
# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 8, మార్చి 2023 | 16 పేజీలు


## వైభవంగా యోగా నృసింహుని తెప్పోత్సవం, డోలోత్సవం



2లో...

# అంబరాన్నంటిన హోలీ సంబురాలు




కులమతాలకతీతంగా సౌభాతృత్వాన్ని, సోదరభావాన్ని పెంపొందించే హోలీ వేడుకలు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అంగరంగవైభవంగా జరిగాయి. నగరాలు, పల్లెల్లోని యువతతోపాటు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువత ఉదయం నుండే చిన్నాపెద్ద తేడా లేకుండా రంగులు పూసుకుంటూ హోలీ సంబరాలను జరుపుకున్నారు. కాలేజీలు, స్కూళ్లు, వీధులు, హోటళ్లు, పబ్లిక్ పార్కులు అన్నీ హోలీ సంబరాలకు వేదికలయ్యాయి.



లోపలపేజీలో...

# మహిళలే మహారాణులు

## నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవం



కొడిమ్యాల,ప్రభాతవార్త : ఆమె లేకపోతే సృష్టి లేదు,ఆమె లేకపోతే మనుగడ లేదు,ఆమె లేకపోతే జీవనం లేదు, ఒక తల్లిగా, భార్యగా, చెల్లిగా, వదినగా ఆమె ఎలా ఉన్న తన కుటుంబాన్ని సర్వస్వము చూసుకుంటుంది.సాంకేతిక రంగాల్లో, ఒక కలెకర్టుగా, ఒక ఎస్పీగా,ఒక డాక్టరుగా ప్రభుత్వ రంగాల్లోనే కాకుండా,రాజకీయాల్లో కూడా ఉన్నత పదవులు అలంకరిస్తూ గృహిణిగా రాణిస్తుంది.ఎలాంటి కష్టాలు వచ్చిన తట్టుకొని తన పని తను చేసుకుంటుంది.ఒక ఆదిశక్తి స్వరూపిణినిగా అన్ని తానై మారుతుంది.ఎక్కడ మహిళకు గౌరవం దక్కుతుందో అక్కడ లక్ష్మి ఉంటుంది అంటారు. ఒక వైపు విధుల్లో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ మరోకవైపు తన కుటుంబానికి అలవాలంగా నిలుస్తుంది.ఇప్పుడిప్పుడే మహిళలు రాజకీయాలలో రాణిస్తూ తమ సత్తా చాటుతున్నారు.

2 లో..

# మానేరు మింగేసింది

- నీట మునిగి ముగ్గురు విద్యార్థులు మృతి
- రంగులు పూసుకుని స్నానం చేసేందుకు వెళ్ళి..
- హోళీ వేడుకల్లో విషాదం







తిమ్మాపూర్, ప్రభాత వార్త: వారు ముగ్గురు స్నేహితులు, తల్లిదండ్రులు 15 ఏళ్ళ క్రితం ఉపాధీ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ లోని ఒంగోలు జిల్లా నుంచి కరీంనగర్ కు వలస వచ్చారు. ఇక్కడే పుట్టిన పిల్లలు కలిసి చదువుకుంటున్నారు. మంగళవారం హోళీ కావడంతో పండుగను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. రంగులు చల్లుకున్నారు.

2లో...

# వైభవంగా యోగా నృసింహుని తెప్పోత్సవం, డోలోత్సవం

**- భక్తులతో నిండిన కోనేరు**



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం బ్రహ్మపుష్కరిణి(కోనేరు)లో శ్రీ యోగా లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవం, డోలోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, సాయంత్రం వేళలో యోగా నరసింహస్వామి ఉత్సవ మూర్తులను పల్లకీపై ఆశీనులను చేసి అర్చకులు, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలతో ఆలయం నుండి ఊరేగింపుగా కోనేరు వద్దకు వచ్చారు. అనంతరం కోనేరులోని తెప్పపై స్వామివారిని ఆశీనులను చేసి కోనేరులో ఐదు ప్రదక్షిణలు నిర్వహించారు. భక్తులు స్వామివారి వెంట ప్రదక్షిణలు చేస్తూ బుకాగులాలు చల్లుతూ దర్శించుకున్నారు. ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం స్వామివారిని కోనేరుపై ఉన్న మంటపం పైకి తీసుకెళ్లి మంటపం పైన ఏర్పాటు చేసిన ఊయలపై ఆశీనులను చేశారు. అర్చకులు మరోసారి ప్రత్యేక పూజలు నిర్వహించి డోలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా, వేలాదిమంది భక్తులు క్యూలైన్ల ద్వారా మంటపం పైన ఉన్న స్వామివారిని మరోసారి దర్శించుకున్నారు. సాయంత్రం నుండి రాత్రి వరకు భక్తులు కోనేరులో గడపగా, కోనేరంతా భక్తులతో నిండిపోయింది. సీఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఎస్ఐ కిరణ్ కుమార్, ఇతర మండలాల ఎస్ఐలు,పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి సతీమణి కొప్పుల స్నేహలత, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా హోళీ వేడుకలు

**- పాల్గొన్న మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్, ప్రభాతవార్త :** కరీంనగర్‌లో హోళీ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. మంత్రితో పాటు బిఆర్ఎస్ నాయకులందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యకర్తలతో కలిసి డీజే పాటలకు స్టెప్పులు వేసి మంత్రి గంగుల కమలాకర్ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలన్నారు. అన్ని వర్గాలు ఆనందంగా జరుపుకునే పండుగ హోళీ అన్నారు. విభేదాలను, రాజకీయాలను పక్కనపెట్టి ఆడుకునే పండుగ ఈ రంగుల పండుగ అన్నారు. నాడు కార్యకర్తగా, నిన్న ఎమ్మెల్యేగా ఎలా ఉన్నా.. ఇప్పుడు మంత్రిగా ఎలాంటి భేషజాలకు తావులేకుండా అందరితో కలిసి హోళీ ఆడుతున్నా అన్నారు. అందరూ కలిసి మెలిసి ప్రశాంత వాతావరణంలో హోళీ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. తెలంగాణలోని ప్రజలందరికీ శుభం కలగాలన్నారు. ఈ హోళీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# మహిళలే మహారాణులు

మొదటి పేజీ తరువాయి...

సర్పంచులుగా ఎంపిటిసిలుగా,జెడ్పిటిసి చైర్మన్లుగా తమ రిజర్వేషన్ స్థానాల్లో నిలుస్తూ తమ ప్రతిభ పాటవాలు చూపుతున్నారు.జిల్లా స్థాయిలో ఉన్నత పదవుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు తమ కింది స్థాయి అధికారులను సమన్వయం చేస్తూ ఆటంకాలు కలగకుండా చూసుకుంటున్నారు.సేవారంగంలో సైనిక విభాగంలోనే కాకుండా చిన్న వాహనాల నుండి పెద్ద వాహనాలుగా,డ్రైవర్లుగా,ఆర్టీసీలో కండక్టర్లుగా ఇలా ప్రతివిభాగంలో వారు తమ ప్రతిభ చూపిస్తున్నారు.తనకుంటూ బాధ్యతలు మోస్తూ అందరినీ మెప్పిస్తుంది.అనుకూలంగా ఉంటూ పనులను చక్కదిద్దుతూ ఉంటుంది.అందుకే అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలు మహిళ ఉద్యోగులకు సెలవు ప్రకటించాయి.

**మహిళలకు భద్రత కరువు..:** మహిళలకు భద్రత కరువు అయ్యింది.ఇప్పటికి ఎన్ని చట్టాలు వచ్చిన వేధింపులు ఆగడం లేదు.ఇంకా అక్కడక్కడ వివక్షతకు గురవుతున్నారు.ఆడపిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయి.బాల్య వివాహాలు నివారించవలసిన అవసరం ఉంది.ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఇబ్బందులు ఎదురైతే వారికి కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**మహిళలు రాజకీయ రంగాల్లో రాణించాలి : మేనేని స్వర్ణలత,ఎంపిపి కొడిమ్యాల**



మహిళలు రాజకీయ రంగాల్లో రాణించాలి.ఎంతో మంది మహిళలు ఇప్పుడిప్పుడే ముందుకు వస్తున్నారు.మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతున్నారు.

**మహిళలు అన్నిరంగాల్లో ముందుకు వస్తున్నారు : స్వర్ణ,తహశీల్దార్, కొడిమ్యాల**



మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారు.సాంకేతిక రంగాలలో,ప్రభుత్వ రంగాలలో ఉన్నత పదవులు అలంకరిస్తున్నారు.తమ కాళ్లపై నిలబడి సంపాదించుకుంటున్నారు.



**మహిళలు ఉద్యోగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు : పర్లపల్లి జ్యోతి, వ్యవసాయ అధికారి, కొడిమ్యాల**

మహిళలు తమ కుటుంబాన్ని చూసుకుంటూ ఉద్యోగ రీత్యా పనిచేస్తూ,ప్రతిరంగంలో ముందుంటున్నారు. మహిళలు తమతమ రంగాలలో దూసుకెళ్తున్నారు.

# మానేరు మింగేసింది

మొదటి పేజీ తరువాయి...



సాయంత్రం వరకు ఎంజాయ్ చేశారు. సాయంత్రం వేళ స్నానం చేసేందుకు మానేరు వాగు వద్దకు వెళ్లారు. నదిలోని నీటి కుంటలో దిగగా లోతు తెలియకపోవడం, ఎవరికి ఈత రాకపోవడంతో ముగ్గురు నీట మునిగి మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం..... ఒంగోలు జిల్లా చిమకుర్తి మండలానికి చెందిన వారు 15 ఏళ్ళ క్రితం కరీంనగర్‌కు వచ్చారు. తల్లిదండ్రులు వలస కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. వీరి పిల్లలు వీరాంజనేయులు (16), సంతోష్ (13), అనిల్ (14) స్థానికంగా చదువుకుంటున్నారు. మంగళవారం హోళీ పండుగ కావడంతో ముగ్గురు కలిసి పండుగ జరుపుకున్నారు. సాయంత్రం వరకు రంగులు చల్లుకున్నారు.

**స్నానం చేసేందుకు వెళ్ళి....** రంగులతో ఒళ్ళంతా నిండిపోవడంతో నగర శివారులోని మానేరు వాగులో స్నానం చేసేందుకు ముగ్గురు వెళ్ళారు. స్నానం చేసేందుకు బట్టలు ఒడ్డుపై నదిలో నీటి గుంతలో ఒకరి తర్వాత ఒకరు దిగారు. ఈ క్రమంలో లోతు ఎక్కువగా ఉండడంతో ఒక్కొక్కరుగా నీట మునిగారు. అక్కడే రివర్ ఫ్రంట్ పనులు చేస్తున్న కూలీలు వారిని గమనించారు. రక్షించేందుకు ప్రయత్నించగా ఫలితం లేకపోయింది. స్థానికులు సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఈత గాళ్ళతో గాలించారు. ముగ్గురి మృతదేహాలు వెలికి తీశారు. ముగ్గురు విద్యార్థుల మృతి చెందిన వారి కొడుకులను చూసి రోదిస్తున్న కుటుంబ సభ్యులు.



# ఘనంగా హోళీ వేడుకలు

**-వేడుకలలో పాల్గొన్న ఎంపిపి పావని**

**ప్రభాతవార్త, ఇల్లందకుంట**

చెడుపై మంచి విజయం సాధించినందుకు జరిపే హోళీ పండుగను ఇల్లందకుంట మండలంలోని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. హోళీ సందర్భంగా యువతి, యువకులు వారి స్నేహితులు, బంధువులతో కలిసి ఒకరిపైమరొకరు రంగులు చల్లుకుంటూ పండుగను జరుపుకున్నారు. శ్రీకృష్ణుడు డోలికోత్సవంలో గోపికలతో కలసి బృందావనంలోని పువ్వులతో ఉత్సవాన్ని జరుపుకుంటూ రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని ఆరోజులలో నమ్మేవారని పురాణాలు చెపుతున్నాయి. హిందూ సాంప్రదాయానికి చెందిన ఈ ప్రాచీన హోళీ పండుగను మండలంలో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుకలలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

**హోళీవేడుకలలో పాల్గొన్న ఎంపిపి పావని...** హోళీ పండుగ సందర్భంగా ఎంపిపి పావని వెంకటేష్ తన సొంత గ్రామమైన బూజునూరులో హోళీవేడుకలలో పాల్గొని పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తనపై రంగులు చల్లడానికి వచ్చిన మహిళలతో కలసి రంగులు పూసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. హోళీ పండగను మండల ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.



# వార్త విలేఖరికి బెదిరింపులు

**- బూడిద అక్రమ రవాణాపై కథనం ప్రచురించినందుకు బెదిరింపు కాల్స్**

**- లక్షల రూపాయలు డిమాండ్ చేశావంటూ ఆరోపణలు - సోషల్ మీడియాలో ప్రచారం**

**- ఖండించిన జర్నలిస్ట్ యూనియన్**

**గోదావరిఖని, ప్రభాతవార్త**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న ఎన్టీపీసీ బూడిద అక్రమ రవాణాపై 'వార్త'లో మంగళవారం 'ఎన్టీపీసీ బూడిద అక్రమ రవాణా' అనే శీర్షికన ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం జరిగింది. దీంతో వార్త వ్రాసిన గోదావరిఖని విలేకరికి నాయిని మధునయ్యకు అక్రమదారుల నుంచి బెదిరింపులు వస్తున్నాయి. కథనం ప్రచురించినందుకు గాను అక్రమ దారులు ఫోన్ చేసిన దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. అయితే వార్తలో కథనాన్ని ప్రచురించినందుకు సదరు అక్రమ రవాణాదారులు ముత్యం అనిల్ గౌడ్, పెంచాల తిరుపతిలు తమ వద్ద సదరు విలేఖరి లక్షల రూపాయలు ఇవ్వాలని డబ్బులు డిమాండ్ చేసినట్లు అసత్యపు ఆరోపణలు చేయడంతోపాటు సోషల్ మీడియాలో సైతం పోస్టులు పెడుతున్నారు. ఈ అసత్యపు ప్రచారాలను టియుడబ్ల్యూజె 143 (ఐజెయు) తీవ్రంగా ఖండించింది. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బిజిగిరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తగరం శంకర్, జిల్లా శాఖ అధ్యక్షుడు ఎ.రమేందర్ రెడ్డి, కోశాధికారి సిరిమల్ల మధు, ఉపాధ్యక్షుడు ముచ్చకుర్తి కుమార్, పూసాల మోహన్, విలాసాగరపు శ్రీనివాస్ తదితర నాయకులు తీవ్రంగా ఖండించారు. అక్రమ రవాణా దారులు విలేకరికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడటమే కాకుండా అసత్యపు ప్రచారాలను చేయడాన్ని వారు తీవ్రంగా పరిగణించారు. ఎన్టీపీసీ బూడిద అక్రమ రవాణాపై విలేకరి లక్షల రూపాయలు డిమాండ్ చేశాడనటంపై విచారణ జరిపించాలని అన్నారు. అకారణంగా నిజాయితీ గల విలేకరిపై అసత్యపు ప్రచారం చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వాకర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ధరూర్ క్యాంప్ వాకర్ వెల్ఫేర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ పండుగ సంబరాలు చిన్నపెద్ద తేడా లేకుండా డైలీ వాకర్స్ దాదాపు ఉదయం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు కాలినడిక నడిచేవారు మంగళవారం ఉదయం రంగులు పూసుకుంటూ చాలా హ్యాపీగా ఒకరికి ఒకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అధ్యక్షులు ఐల్నేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన సంఘ అభివృద్ధిలో భాగంగా హోలీ పండుగ జరుపుకోవాలని పట్టణ ప్రజలకు వారు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్ సెక్రెటరీ కొత్త ప్రభాకర్ క్యాషియర్ కమాటాల సునీల్,ఉపాధ్యాక్షుడు ప్రతాప్,బుస గంగాధర్,శేఖర్‌గౌడ్,చిట్టిబాబు,రంగు రాజయ్యా,మల్లారెడ్డి, సత్యనారాయణరావు,శేఖర్‌రావు,ప్రసాద్‌రావు,రామచంద్రం,ఓంకార్ ఆదిరెడ్డి,సుగుణాకర్‌రావు, ప్రకాష్,విఠల్,శ్రీనివాస్,టివి సూర్యం, సుధాకర్‌రావు,బెజ్జంకి లక్ష్మణ్,చంద్రశేఖర్ దాదాపు 200 మంది పాల్గొన్నారు.

## దేశ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పేది హోలీ

**-కులమతాలకు అతీతంగా చిన్నపెద్ద తేడా లేకుండా హోలీ వేడుకలు**

**-తల్లిదండ్రులు పిల్లలకు పండుగల సాంప్రదాయాలు చెప్పాలి**

**-జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





దేశ సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పేది హోలీ పండుగని జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,ఎల్‌ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సతీమణి రాధిక,ఐసిడిఎస్,ఆశవర్కర్లు,అంగన్వాడీ టీచర్లు,మహిళ సంఘం సభ్యులతో హోలి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్బంగా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ హోలి పండుగలు మన సంస్కృతిని చాటి చెప్తాయన్నారు.చిన్నపెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని పండుగలను ప్రజల ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు.మన సంస్కృతి సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని పేర్కొన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు.హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచార సంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర,జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్లోబల్ హుమానిటీ చేంజ్ మేకర్ అవార్డుకు ఎంపికైన జిల్లా అధ్యక్షులు భీష్మచారి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం రాజస్థాన్ రాష్ట్రంలోని రాష్ట్రహిత్ ఫౌండేషన్ వారు దేశంలో శాంతి, మానవత్వాన్ని పెంపు చేయుటకు గాను విశ్వ వ్యాప్తంగా మానవత్వాన్ని కాపాడుట కొరకు కృషి చేయువారికి అవార్డ్ కు సదాశయ ఫౌండేషన్ గత 14 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవలతో సమాజంలో శాంతి, ప్రేమ, మానవత్వాన్ని పెంపొందించే దిశగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను, గుర్తించి సేవ్ ది హుమానిటీ అండ్ గ్లోబల్ హుమానిటి చేంజ్ మేకర్ అవార్డు 2023 కు సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేరుగు భీష్మాచారి ని ఎంపిక చేయడం జరిగింది. మిత్రులు డాక్టర్ భీష్మాచారి ఇతర రాష్టం రాజస్థాన్ వారు ప్రకటించిన ఈ విశిష్టమైన అవార్డుకు ఎంపిక కావడం పట్ల సదాశయ ఫౌండేషన్ శ్రావణ్ కుమార్, లింగమూర్తి, రమేష్, రామకృష్ణ రెడ్డి, రాజిరెడ్డి, రాజమౌళి, చంద్రమౌళి, అన్నపూర్ణ, వాసు, లయన్స్ క్లబ్ రాజేందర్, త్రివేది అభినందనలు తెలిపారు. కె. వెంకటేశ్వర్లు, మెరుగు సారంగం, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, వేణు, సంతోష్, నవీన్, రాజేంద్ర ప్రసాద్, ఆడెపు సత్యనారాయణ, ,ఓదెల టీం సభ్యులు అభినందించారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో మళ్లీ దొంగతనం

మల్యాల,ప్రభాతవార్త :

పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మళ్లీ దొంగతనం జరిగింది.ఈసారి దొంగలు ఆలయ అద్దె గదిలో భక్తులకు చెందిన సెల్‌ఫోన్‌లను,నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిసింది.మంగళవారం ఉదయం అంజనాద్రి కాటేజిలో స్వామివారి దర్శనానికి వచ్చి గదులు తీసుకున్న భక్తులు మంగళవారం ఉదయం స్వామి వారి దర్శనానికి ఆలయంలోకి వెళ్లగానే నలుగురు సభ్యులుగా దొంగల ముఠా గదుల తాళాలను పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది.కొండగట్టు ఆలయంలో గత నెల ఫిబ్రవరీ 24న గర్భగుడిలోనే స్వామివారికి చెందిన సామాగ్రిని దొంగిలించిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించగా,15 రోజులు గడవకముందే మరో సంఘటన కొండగట్టులో చోటు చేసుకోవడం పట్ల భద్రత వైఫల్యంపై పలువురు విమర్శిస్తున్నారు.కాగా ఈ సంఘటనపై పోలీసులు పరిశీలించగా నలుగురు వ్యక్తులు కారులో వచ్చి కొండపైకి చేరుకుని దొంగతనం ముగించుకొని అనంతరం కారులోనే పారిపోయినట్లు గమనించినట్లు తెలుస్తోంది.ఏది ఏమైనా కొండగట్టు ఆలయంలో వరుస దొంగతనాలు ఆందోళన కలిగిస్తోంది.

## ఘనంగా కామ దహనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ప్రధాన తీన్‌ఖాని చౌరస్తాలో అరె కటిక సంఘం సభ్యులు,అరె కటిక సంఘం అధ్యక్షులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.గత 50 సంవత్సరాల నుండి ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో కామ దహనం డప్పు చపుళ్లు,మంగళ దీపాలు మధ్య అంగరంగ వైభవంగా జరుతుంది.

## ముందస్తు మహిళ దినోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త


పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో కోరుట్ల, మెట్‌పల్లి డిపోల మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కండక్టర్ ఉద్యోగులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రాధ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకు సాగాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళ ఉద్యోగులకు సీఐ రాధ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వాసవీలు ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. అత్యధిక ఈపీకే సాధించిన రెండు డిపోల ఇద్దరు చొప్పున కండక్టర్లను సన్మానించి, ప్రశాంసపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసూన్నలక్ష్మీ, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మూడనమ్మకాలతో చేతబడి, మంత్రాల్ని నమ్మొద్దు

**-ఎస్సై దాస సుధాకర్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని సీతారాంపూర్ స్టేజీ సమీపంలోగల మిడ్‌మానేర్ బ్రిడ్జి రోడ్డు పక్కన నల్లటి గుడ్డలతో చుట్టి ఉన్న రెండు కుండలను చూసిన స్థానికులు మంత్రాలు, చేతబడులు చేసి అక్కడ పడవేసి ఉంటారని భయబ్రాంతులకు గురి అవుతున్న విషయం గురించి ప్రభాతవార్తలో మంగళవారం రోజున వచ్చిన వచ్చిన కథనానికి స్పందించిన చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ ఘటన స్థలానికి వెళ్ళి అట్టి కుండలను ధ్వంసం చేసి అక్కడి నుండి తీసి పడేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడనమ్మకాలతో మంత్రాలు, చేతబడులను నమ్మవద్దని, అనారోగ్యం కలిగితే హాస్పిటల్‌కు వెళ్ళాలి కానీ మంత్రాల్ని నమ్మవద్దని, ఇలాంటి విషయంలో ఏవరైనా భయబ్రాంతులకు గురైనట్లు అయితే పోలీస్ స్టేషన్‌లో గానీ, డయల్ 100 ద్వారా పోలీస్ శాఖను గానీ సంప్రదించి మూడ నమ్మకాలను పారద్రోలటానికి పోలీసులతో బాటు మీరందరు కృషి చేయాలని ఎస్సై కోరుతున్నారు. అనుమానాస్పదంగా ఉన్న అట్టి కుండలను ఎస్సై తొలగించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఫోటోరైటప్ : అపర భద్రాద్రిలో ఘనంగా హోళీ వేడుకలు

## అపర భద్రాద్రిలో ఘనంగా హోళీ వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



హోళీ పండుగ సందర్భంగా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హోళీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారిని గ్రామ దేవాలయం నుండి పల్లకిలో ఊరేగిస్తూ ప్రధాన దేవాలయానికి తీసుకువచ్చి హోళీ ఉత్సవ కార్యక్రమాన్ని జరిపారు. హోళీ ఉత్సవాలలో భాగంగా స్వామివారికి వసంతోత్సవం జరపడం జరిగిందని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాచార్యులు, వంశీదరాచార్యులు, నవీన్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ కావటి మోహన్, రవి, రాజయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, యువకులు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోషల్ మీడియా ద్వారా సైతం హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలు నిర్వహించుకున్నారు.

## గౌడులు అన్ని రంగాల్లో రాణించాలి

కోరుట్ల, ప్రభాతవార్త




గౌడులు ఆర్థికంగా, సామాజికంగా ఎదుగాలని, అన్ని రంగాల్లో రాణించాలని గౌడ్ ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా) జిల్లా అధ్యక్షుడు దుర్గపు రవీందర్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో గోపా కోరుట్ల మండల ప్రథమ సర్వసభ్య సమావేశం సోమవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపా సభ్యత్వాన్ని పెంచాలని, గౌడ కులస్థుల సంక్షేమం కోసం, విద్యార్థుల సంక్షేమం కోసం గోపా కృషి చేస్తుందన్నారు. గౌడ విద్యార్థుల కోసం గోపా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న వసతి గృహంను జిల్లా గౌడ విద్యార్థులంతా వినియోగించుకోవాలన్నారు. గౌడ విద్యార్థులు ఉన్నత స్థాయిని పెంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో కోరుట్ల మండల కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గోపా జిల్లా కార్యదర్శి రాజయ్యగౌడ్, కోశాధికారి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తిరుమల సదాశివ్‌గౌడ్, దుర్గపు శ్రీనివాస్‌గౌడ్, బాలసాని సత్తయ్యగౌడ్‌లతో పాటూ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## హోళీ వేడుకల్లో విషాదం

### -మానేరులో స్నానానికి వెళ్లిన ముగ్గురి మృతి

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా కేంద్రంలో హోళీ పండుగ రోజు విషాదం నెలకొంది. అప్పటివరకు హోళీ సంబరాలను జరుపుకొని స్నానానికని మానేరు తీరానికి వెళ్లిన ముగ్గురు గుంతలో చిక్కుకొని మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే ఒంగోలు జిల్లా చీమకుర్తి మండలానికి చెందిన వలస కూలీ కుటుంబాలు కరీంనగర్‌లో నివసిస్తున్నారు. మంగళవారం హోళీ పండుగ సందర్భంగా మూడు వేర్వేరు కుటుంబాలకు చెందిన పిల్లలు వీరాంజనేయులు (16), సంతోష్ (13), అనిల్ (14) హోళీ వేడుకలు జరుపుకున్నారు. వేడుకల అనంతరం స్నానానికని అల్గునూరు మానేరు వాగులోకి వెళ్లారు. మానేరు రివర్ ఫ్రంట్ కోసం మానేరులో గుంతలు తోడగా వారు ఆ గుంతల్లో ఇరుక్కొని మృతి చెందారు. మానేరు వాగులో ముగ్గురు యువకుల మృతి పట్ల సిఎం కెసిఆర్, మంత్రి గంగుల కమలాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయలను సిఎం కెసిఆర్ ప్రకటించగా బుధవారం మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేయనున్నారు.

### చాలా బాధాకరం : మంత్రి గంగుల కమలాకర్

హోళీ పండుగ రోజు ముగ్గురు పిల్లలు మృతి చెందడం చాలా బాధాకరమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి గంగుల కమలాకర్ హామీ ఇచ్చారు. వారి కుటుంబాలకు మరో రెండు లక్షల రూపాయలను అదనంగా అందజేస్తానని వెల్లడించారు.

## తిరుపతమ్మ దేవతకు బోనాలు సమర్పణ



మోతె, మార్చి 7, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో తిరుపతమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభ నుండి ఏర్పాటు చేసి గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు బోనాలు తయారుచేసి డప్పు చప్పులతో గ్రామంలో ఊరేగుతూ, దేవాలయం వద్దకు చేరుకొని, అమ్మవారికి మూడు ప్రదక్షిణలు చేసి అనంతరం దేవతకు బోనాలు సమర్పించారు. అమ్మవారికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బోనాలు సమర్పించారు. దీంతో గ్రామంలో సందడి నెలకొంది. వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర

## 24 వరకు ఎస్సారెస్పీ సాగునీరు - జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండల రైతాంగానికి ఈ నెల 24వ తేదీ వరకు నిరవధికంగా ఎస్సారెస్పీ కాలువ నుండి సాగునీరు సరఫరా జరుగుతుందని జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాలమేరకు ఎస్సీరెస్పీ కాలువల ద్వారా నీటి సరఫరా లేకపోవడంతో రైతాంగం కష్టించి పండించిన పంట ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయని గుర్తించి ఎస్ఈ రామ్ చందర్ మంగళవారం వినతి పత్రం ఇచ్చి ఎఈ,డీఈలతో చర్చించారు. కాల్వశ్రీరాంపూర్ మండల రైతాంగం పడుతున్న ఇబ్బందులను వివరించి కష్టించి పండించిన పంట చివరి దశకు చేరిందని,కాల్వల ద్వారా నిరవధికంగా నీటి సరఫరా జరపాలని రైతుల పక్షాన విన్నవించామన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను విన్న అధికారులు స్పందించి బుధవారం నుండి ఈ నెల 24వ తేదీ వరకు ఎస్ఆర్ఎస్పీ డి 83,డి 86 ల ద్వారా నీటి సరఫరా జరుపుతామని హామీ ఇచ్చారన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చివరి భూముల రైతాంగానికి సైతం ఎస్ఆర్ఎస్పి కాలువల ద్వారా సాగునీరు అందేలా కృషి చేస్తామన్నారు. రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సాగు నష్టపోకుండా నీటి సరఫరా జరుగుతుందని జడ్పీటీసీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు సూదాటి కర్ణాకర్‌రావు,యూత్ అధ్యక్షుడు ధర్మల రవి,కాల్వశ్రీరాంపూర్ మండల రైతులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరుని మాసకళ్యాణం

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త



ప్రసిద్ధశైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్ల మాస కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల పంచాక్షరీ నామాల నినాదాల మధ్య స్వామి వారి కళ్యాణమహోత్సవం శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ అత్యంత మనోహరంగా ఆద్యంతం ఆధ్యాత్మికవాతావరణంలో భక్తులు పరవశించి పోయారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు

అర్వపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:

జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోలీ సంబరాలలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ దంపతులు, పర్సాయపల్లి సర్పంచ్ పుప్పాల శేఖర్, టీపీటీఎఫ్ మండల అద్యక్షులు దబ్బేటి యాదగిరి, ఎషబోయిన రాంబాబు, ఆవుల మధు, బానోతు సైదులు, జీడి ఉపేందర్, సోనబోయిన వెంకన్న, మదు, నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా హోలీ పండుగ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పాల్గున శుద్ధ, కాముని పౌర్ణిమ, హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శ్రీసాయిబాబా, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. మహిళలు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. సోమవారం రాత్రి పిల్లలు, కాలనీవాసులు కాలనీల కూడళ్ల వద్ద కామదహనం చేశారు. పట్టణంలో పిల్లలు, పెద్దలు ఆనందోత్సవాలు, కేరింతల నడుమ రంగులను చల్లుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఏడు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకోగా పుడమి తల్లి రంగుల గంగతో తడిచి ముద్దయింది. చలికాలం పోయి వేసవి కాలం ప్రారంభమై వసంత ఋతువుకి ఆహ్వానం పలికే ఈ హోలీ పండుగను యువకులు పట్టణమంతా తిరుగుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకలు కొత్త సుధీర్, అల్లాడి మహేష్, మేడి కిషన్, నీలి కాశీనాథ్, శ్రీహరి, వాసు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త

చెడుపై మంచికి గెలుపుకు చిహ్నంగా జరుపుకునే హోలీ పండుగతో సమాజంలో ఉన్న చెడుపై మంచి గెలిచి అందరూ సుభిక్షంగా ఉండాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం హోలీ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ప్రజలతో మమేకమై హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం అన్ని రంగాలలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి బంగారు తెలంగాణ సాధనకు తోడ్పడాలని ఆయన కోరారు.కార్యక్రమాలలో పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా హోలి సంబరాలు

గుర్రంపోడ్, మార్చి 7, ప్రభాతవార్త:

గుర్రంపోడు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కుల,మతాలకతీతంగా రంగులు పూసుకుంటూ హోలి పండుగను చిన్నలు, పెద్దలు ఘనంగా జరుపుకున్నారు. కల్మషం లేని మనసుతో మస్కబారిన బతుకులలో కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలి పండుగ జోరుగా నిర్వహించారు. చిన్నారులు కోలాటాలు, చప్పట్లు కాముని పాటలతో హోలి సంబరాలు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హోలి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర మహోత్సవంలో వాటర్ ప్యాకెట్లు పంపిణీ

మోతె, మార్చి 7, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల జాతర సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి ఆధ్వర్యంలో మంగళవారం వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు అయ్యప్ప దీక్ష ప్రసార సమితి ఆధ్వర్యంలో వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వచ్చిన భక్తులు సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుంట నారాయణరెడ్డి, మండల అద్యక్షులు అప్పల లక్ష్మయ్య, కోశాదికారి గుండ్లపల్లి నాగేశ్వరరావు, చారి, ప్రద్యుమ్నారెడ్డి, కారింగుల కాశయ్య , గురిజాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## పిఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

జగిత్యాల,(ప్రభాతవార్త :



ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం (పిఆర్‌టియు టిఎస్) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిఆర్టీయు నాయకులు అడిషనల్ కలెక్టర్ మంద మకరందన్‌ను జిల్లా ఎస్పీ భాస్కర్,డిఎస్పీ ప్రకాష్‌కు కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనంద్‌రావు,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు, రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాక్షులు సత్యనారాయణ రావు, సత్యరాజ్, రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్ ప్రసాద్,రాజగోపాల్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లింగారెడ్డి,మండల బాధ్యులు శ్రీనివాస్, రత్నాకర్, శ్రీధర్, రాజేంధర్‌రెడ్డి,తిరుపతి,విజయ్,కుమార్,హరీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా బ్రహ్మోత్సవాలు

### - ప్రత్యేక పూజలతో ముగిసిన వేడుకలు

మైటెంక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త.



మైటెంక్లయిన్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కన్నుల పండుగగా బ్రహ్మోత్స వాలు కొనసాగుతున్నాయి. మంగళవారం చివరి రోజు పూర్ణాహుతి, ఆలయ ప్రాంగణంలో ఉన్న పుష్కర ఘాట్‌లో స్వామివారి చక్ర స్నానం, మంగళ శాసనం, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలతో ఈ వేడుకలు ముగిసాయి. కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ కల్యాణి దంపతులు, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ సవితా దంపతులు, ఆర్జీ 3 జిఎం టి.వెంకటేశ్వర్ రావు శ్రీదేవి దంపతులు, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య జయశ్రీ దంపతులు పాల్గొన్నారు. వేద పండితులు జగన్నాథాచార్యులు, ఆయన బృందం శాస్త్రోక్తంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎజిఎం సివిల్ కార్పొరేట్ రామక్రిష్ణ, ఒసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, ఒసిపి 3 స్టోర్స్ డిజిఎం హరినారాయణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, ఆలయ కోశాధికారి, ఐఇ సివిల్ రాధాక్రిష్ణ, మైటెంక్లయిన్‌కాలనీ, పోతనకాలనీలోని అశేషమైన స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

## బంగారు భాషికములు బహుకరణ

నడిగూడెం, మార్చి 7 (ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామంలో గట్టుపై వెలసిన శ్రీ వచ్చి మంగళ వారం బంగారు భాషికములను బహుకరించారు. రామాపురంకు చెందిన దాములూరి రాంకుమార్ - లక్ష్మీప్రియాంక దంపతులు వారి కుమార్తె మహి రూ. 25 వేలు విలువ చేసే బంగారు భాషికాలను స్వామి వారికి సమర్పించారు. కళ్యాణం సందర్భంగా భాషికాలను అందజేయడంతో దాతలను అభినందించారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్దికి సహకరించాలని ఆలయ అర్చకులు కోరారు.

# మానవాళి మనుగడ కోసం హోమాలు అవసరం

### అమ్మవారికి ధాన్యాభిషేకం

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త :



మానవాళి మనుగడ కోసం హోమం, యజ్ఞ యాగాదులు ఎంతగానో ఉపయోగ పడుతాయని రుత్వికులు తెలిపారు. జగిత్యాల మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయంలో మంగళవారం పంచకుండాత్మక హోమం రుత్వికులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు.శ్రీ లలితమాత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు మూడవరోజు నిత్యహవనం,స్థాపిత దేవత ఆరాధన,త్రయోదశ కలశ స్నపనం,నిత్యపూర్ణాహుతి,మహిళలచే శ్రీ లలిత సహస్ర పారాయణం,ట్రస్టీలచే పంచకుండాత్మక హోమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమాలు జగిత్యాలకు చెందిన ప్రముఖ జ్యోతి,వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల్ చార్య కౌశిక ప్రత్యక్ష పర్య వేక్షణలో, ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో వేద పండితులు తిగుళ్ల విషు శర్మ,రుత్వికులు హోమం నిర్వ హించారు. ప్రతిష్ఠించే శ్రీలలితమాత అమ్మ వారి విగ్రహానికి తిగుళ్ల విషుశర్మ ఆధ్వ ర్యంలో రుత్వికులు రోజుకో రకమైన అభిషేకం నిర్వహిస్తుండగా మంగళవారం వడ్లతో ధాన్యాభిషేకం నిర్వహించారు. సుహాసినిలు లలితా మాతను వేడుకుంటూ భజనలు, పూజలు నిర్వహించారు. అనం తరం భక్తులకు అన్న దానం చేశారు.ఈ కార్యక్ర మంలో ఆధ్యాత్మిక వేత్త పొంపట్టి రవీంధర్, ఉటూరి శ్రీనాథ్, దంపతులు, జగిత్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రెపెల్లి హరికృష్ణ దంపతులు, పూటూరి భద్రినాథ్, మాజీ జెడ్పిటిసి ముస్కు ఎల్లారెడ్డి, బోయినపెల్లి జగన్మోహన్ రావు, ఎన్నం కిషన్ రెడ్డి,పెద్ది అశ్విని, ఉటూరి కళ్యాణి,పొంపట్టి సులోచన, మార కైలాసం ,రాజేశం, హరిప్రియ, శైలజ, శ్రీనివాస్, శివప్రసాద్, సత్యనారాయణతో పాటు పెద్ద ఎత్తున మహిళలు,భక్తులు పాల్గొన్నారు. సత్యసాయి భక్తులు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

## అభ్యంతరాలపై దరఖాస్తు చేయండి

### - తహశీల్దార్ జావెద్ పాషా

గోదావరిఖని, (ప్రభాతవార్త.

రామగుండం మండల పరిధిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం ఫిబ్రవరి నెలలో ఆన్‌లైన్ ద్వారా 7672 దరఖాస్తు రాగా వాటిని ప్రత్యేక బృందాలతో



విచారణ చేసి అర్హులు, అనర్హులను గుర్తించినట్లు తహశీల్దార్ జావెద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. అర్హుల, అనుర్హుల జాబితాను తహ శీల్దార్ కార్యాలయంలోని నోటీసు బోర్డుపై, మున్సిపల్ కార్పొరేషన్ నోటీసు బోర్డుపై అంటించడం జరిగిందని తెలిపారు. జాబితాలో తెలిపిన వివరాలపై ఎవరికైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా ఈ నెల 10లోగా వ్రాత పూర్వకంగా తగిన ఆధారాలతో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

## ఘనంగా హోలీ సంబరాలు

కోదాడ రూరల్, మార్చి 7 (ప్రభాతవార్త




హోలీ పండుగ వచ్చిందంటే యువకులు, పిల్లలు, మహిళలు ఇలా చిన్నా పెద్ద తేడా లేకుండా కులమతాలకతీతంగా అందరూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ జరుపుకుంటారని జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన తమ మిత్ర బృందంతో కలిసి సరదాగా పట్టణంలో తిరుగుతూ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్‌గౌడ్ మాట్లాడుతూ హోలీకి విశిష్టమైన స్థానం ఉందన్నారు. ప్రేమాను రాగాలకు ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందని, నూతన ఒరవడిని గుర్తు చేస్తూ కులమతాలకతీతంగా ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వ హించుకునే పండుగ హోలీ అన్నారు. రసాయనిక రంగులు వాడకుండా హోలీ పండుగను నిర్వహించుకోవాలన్నారు. రసాయనిక రంగుల వలన అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే మోదుగు పువ్వులతో పాటు బుక్క గులాలు, పసుపును వాడితే బాగుంటు ందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు తంగెళ్లపల్లి లక్ష్మణ్, చలిగంటి ప్రసాద్, మదర్ థెరిస్సా సేవా యూత్ అధ్యక్షుడు ఆలవెల్లి నర్సి, పిడతల గోపి, రమేష్, సుధాకర్, గుంజ గోపి, సత్తార్, గుంజ కార్తీక్, సైదులు, నరేందర్, యూత్ సభ్యులు, అంజన్న ఆర్మీ మిత్ర బృందం పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మినరసింహుడి రథోత్సవం

### తరలివచ్చిన వేలాది భక్త జనం

వెల్గటూర్,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట నాగవెల్లి లక్ష్మినరసింహస్వామి ఐదు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్స వాలలో భాగంగా అత్యంత ప్రధాన ఘట్టం మంగళవారం స్వామి వారి రథోత్స వం వైభవంగా కనుల పండుగగా ఘనంగా నిర్వహించారు.గుట్టపైన ఉన్న లక్ష్మి నరసింహస్వామికి ప్రధాన అర్చకులు విష్ణు వర్ధన చార్యులు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారు అమ్మవార్లను పల్లకిలో కూర్చోబెట్టి భక్తజన సందోహం మధ్య గుట్టపై నుంచి వేద పండితుల మంత్రోచ్ఛారణలు,సన్నాయి మేళాల మధ్య నరసింహ స్వామి నామ స్మరణతో గుట్ట కిందికి తీసుకువచ్చారు.హోమ కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్ని రకాల పూలమాలలతో అలకరించిన రథంపై ఆశీనులు గావించారు.భక్తులు స్వామివారి రథం దగ్గర టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.భక్త జన సందోహం మధ్య జై శ్రీమన్నారాయణ నామ స్మరణతో భక్తులు పోటాపోటీగా రథాన్ని ముందుకు లాగుతూ రథోత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి టిడిపి

నడిగూడెం, మార్చి 7 (ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండలంలోని బృందావనపురం గ్రామంలో మంగళవారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్, చిలుకూరు వైస్ ఎంపిపి జనపనేని కృష్ణారావు, మండల పార్టీ కన్వీనర్ గుండు నాగేశ్వరరావు, నాయకులు దొంతగాని శ్రీనివాసరావు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగు దేశం హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పొందుపర్చిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి అందజేశారు. పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని, టిడిపితోనే రాష్ట్ర అభివృద్ది జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జివిఎన్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కాసాని వీరబాబు, కోదాడ పట్టణ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, యల్లమ్మ, వీరమ్మ, మంగమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# నిఘా నేత్రాలతో హత్య కేసు ఛేధించిన పోలీసులు

**- అరెస్ట్ వివరాలను వెల్లడించిన డిసిపి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:
పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించడంతో ఆ కేసుకు సంబంధించి హత్యకు పాల్పడ్డ నిందితున్ని నిఘా నేత్రాలతో పెద్దపల్లి పోలీసులు గుర్తించి నిందితున్ని అరెస్ట్ చేశారు. ఈ నెల 4న గుర్తు తెలియని మృతదేహం ఉందని స్థానికులు ఇచ్చిన సమాచారంతో పెద్దపల్లి ఎస్ఐ రాజేష్ సంఘటన స్థలాన్ని సందర్శించి గిరిధర్ సింగ్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా జరిగిన ప్రాంతాల్లోని, ఇతర ప్రాంతాల్లోని సిసి కెమరాల ఫుటేజీలను



పరిశీలించి నిందితులను గుర్తించినట్లు తెలిపారు. పెద్దపల్లి ఎస్ఐ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నిందితుడు అనుమానస్పదంగా కనిపించడంతో అతన్ని పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. సెంటినరీకాలనీకి చెందిన చిప్పగుర్తి శివ అనే ఆటో డ్రైవర్‌ను అరెస్ట్ చేసినట్లు డిసిపి తెలిపారు. ఆటో డ్రైవర్గా కొనసాగుతున్న శివ అతని మేనమామైన మృతుడు బిక్షాటన చేస్తూ జీవనం కొనసా గిస్తున్నాడని తెలిపారు. అతని మేనమామ బిక్షాటన చేయడం వల్ల తనకు పెళ్లి సంబంధాలు కుదరడం లేదని, దీంతో అతన్ని చంపాలని నిర్ణయించు కొని ఈ నెల 4 ఉదయం సమయంలో సెంటినరీ కాలనీలోని బస్టాండ్ వద్ద నిద్రిస్తుండగా అతని మేనమామను శివ తన ఆటోలో ఎక్కించుకొని పెద్దపల్లికి తీసుకొని వచ్చి కర్రతో మృతుని తలపై, ఇతర శరీర భాగాలపై విచక్షణారహితంగా కొట్టగా అతను చనిపోయాడని డిసిపి వైభవ్ గైక్వాడ్ వివరించారు. ఈ మేరకు శివను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## ఘనంగా దాము 61వ జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మాజీ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకుడు తుమ్మల వెంకటరమణారెడ్డి(దాము) 61వ జయంతి వేడుకలను పట్టణంలో బిజెపి శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని దాము విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ దాము ఎమ్మెల్యేగా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అలాగే దాము ప్రజల మనిషిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు జెఎన్.సునీతవెంకట్, రాష్ట్ర నాయకుడు సొంబారి ప్రభాకర్, సురభి నవీన్, సుఖేందర్‌గౌడ్, గుంటుక సదాశివ్, గణేష్, ఇల్లెందుల కృష్ణమాచారి, గద్దం రాజిరెడ్డి, కొండ్లెపు శ్రీనివాస్, యాదగిరి బాబు, నిర్మల శ్రీనివాస్, శ్రీకాంత్, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, రేగుంట రాజరెడ్డి, విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివిజన్‌లో ఘనంగా హోళీ వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలతో పాటు గ్రామాల్లో హోళీ సంబురాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు, స్వర్ణకార సంఘ సభ్యులు, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, బిఎస్పి వంటి తదితర పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, యూత్ సభ్యులు, ఆయా సంఘాల సభ్యులు, ప్రజలు, పిల్లలు యువతి, యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోళీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరకు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు

అనంతగిరి, మార్చి 7 ప్రభాతవార్త



మండల కేంద్రమైన అనంతగిరి, చుట్టుపక్కల గ్రామాల్లో హోళీ వేడుకలు ఆనందో త్సాహాలతో జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. రంగులను చల్లుకుంటూ హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శాంతినగర్, త్రిపురవరం, బొజ్జగూడెం తండా, అమీనాబాద్, కిష్టాపురం, పాలారం, గోల్‌తండా, వాయిలసింగవరం, వసంతాపురం తదితర గ్రామాల్లో కుల మతాలకతీతంగా పిల్లలు, పెద్దలు కోలాటాలు వేస్తూ చప్పట్లు కొడుతూ హోళీ సంబరాలు జరుపుకున్నారు. కాముని పాటలను ఆలపించారు. పలువురు ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేడు మున్సిపల్‌లో అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మెట్‌పల్లి పురపాలక సంఘ ఆధ్వర్యంలో కౌన్సిల్ హాల్ యందు చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంనకు కౌన్సిలర్ సభ్యులు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మానకొండూరు శాసనసభ్యులు డా. రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూర్ నియోజకవర్గం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం గ్రామంలో వైభవంగా జరుగుతున్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో మంగళవారం సాయంత్రం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రావుల రమేష్, పాశం అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కొణతం వెంకటరెడ్డి మృతి

నేరేడుచర్లటౌన్ మార్చి 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం వెంకటరెడ్డి (పెద్ద) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన నేరేడుచర్ల పట్టణ,మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేశారు. 2001 నుండి 2006 వరకు నేరేడుచర్ల మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన నేరేడుచర్ల పరిసర ప్రాంతానికి సుపరిచితులు. మంగళవారం వెంకటరెడ్డి భౌతికకాయం వద్ద హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఆగ్రో చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డిలు వేరువేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అంతేకాకుండా ఆయన మృతదేహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీలనాయకులు, ప్రజలు సందర్శించి నివాళులర్పించారు.

## కుక్కల దాడిలో ఇరువురికి గాయాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో మంగళవారం అదే గ్రామానికి చెందిన తాటికొండ పుష్పాలత (60), పొన్నాల లక్ష్మీలు హోళీ ఆడుతుండగా ఒక్కసారిగా కుక్కలు దాడి చేసి గాయపరచగా అక్కడ ఉన్న గ్రామస్థులు వారిని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## మండలంలో ఘనంగా హోళీ సంబరాలు

అడవిదేవులపల్లి మార్చి 7 ప్రభాతవార్త



మండలవ్యాప్తంగా హోళీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు ఆనందోత్సాహాల మధ్య మంగళవారం ప్రజలు హోళీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పల్లె, తండాలలో ఏ వీధిలో చూసినా హోళీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు రంగులలో మునిగి తేలారు. చిన్నా పెద్దకలిసి ఆడుతూ,పాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు.మండల పరిధిలోని బంగారు కుంటతండా గ్రామపంచాయితీలో, చింతచెట్టుతండాలలో సోమవారం రాత్రి ప్రధాన కూడలిలో ఇంటిలోని పాత కట్టె సామాగ్రి తీసుకువచ్చి కామదహన వేడుకలు జరుపుకున్నారు. గిరిజనులు కొంత మంది గేరియా వేషం వేసి 11 రోజులు దీక్షలో ఉండి పాడిపంటలతో ఊరు బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, చుట్టుపక్కల గ్రామాలప్రజలు హోళీ పండుగ పురస్కరించుకొని వేడుకలు జరుపుకున్నారు. బంగారుగడ్డతండాలో ఎంపిపి బాలాజీ నాయక్, అడవిదేవులపల్లి గ్రామంలో సర్పంచ్ కొత్త మర్రెడ్డి, బంగారుకుంటతండాలో గిరిజన మహిళలు తండా వాసులు డప్పువాయిద్యాల నడుమ గ్రామసర్పంచ్ సుజాత,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఎంపిటిసి కృష్ణకాంత్, జిలకరకుంటతండాలో కుర్ర పకీరా పాల్గొని చిన్న పెద్ద భేదం లేకుండా రంగులు ఒకరిపై ఒకరు చల్లుకొని హోళీ పండుగలో పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా ఘనంగా హోళీ వేడుకలు

మఠంపల్లి మార్చి 7 ప్రభాతవార్త
మండలవ్యాప్తంగా హోళీ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. కుల మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు కన్నులపండువగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు, ప్రజలు ఒకరికొకరు రంగులు చల్లుకొని హోళీ సంబరాలలో మునిగి పోయారు. హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ఎంపిపి ముడావత్ పార్వతి, జడ్‌పిటిసి జగన్‌నాయక్ మండల ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజన తండాలలో గిరిజనులు ఆట పాటలతో హోళీ రంగులతో హోళీ సంబరాలను చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా రామగుండం స్టార్ మహిళా వేడుకలు

**- వేలాది తరలివచ్చిన మహిళలు - ఆడవిడుపు కోసమే కార్యక్రమం: జడ్పిటిసి**

*గోదావరిఖని, ప్రభాతవార్త:*



బిఆర్ఎస్ నాయకురాలు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా రామగుండం స్టార్ మహిళా కార్యక్రమాన్ని మార్కండేయకాలనీలోని ఆర్కె గార్డెన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతీ రోజూ కుటుంబ బాధ్యతలతో, ఉద్యోగ భాధ్యలతో కష్టపడే స్త్రీ మూర్తులకు కాసేపు ఆటవిడుపు కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాగా కార్యక్రమానికి రామగుండం నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో నిర్వహించిన ఫన్ గేమ్స్‌తో ఆద్యాంతం ఉత్కంఠభరితంగా సాగింది. సుమారు వేయి మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొనగా, మొత్తం పది హేను రౌండ్స్, సెమీస్, ఫైనల్‌గా ఈ పోటీలను నిర్వహించారు. కాగా ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని లక్ష్మీనగర్‌కు చెందిన గాదె స్రవంతి అందుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఆమెకు స్టార్ మహిళా 2023 ట్రోఫీతోపాటు 10వేల రూపాయల నగదు బహుమతి అందజేసి సత్కరించారు. అదే విధంగా ద్వితీయ బహు మతిగా 5వేలు గాదె రమకు, తృతీయ బహుమతిగా 3వేలు సిహెచ్. సంధ్యారాణికి అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ భారతి, అడ్వకేట్ అనురాధ, బిఆర్ఎస్ నాయకులు యేసులత, శారద, వనజా, శోభ, నీలిమ, అంజలీ, స్వప్న, మమత, శైలజ, లావణ్య, వీణా, శ్రీలత తదితరులున్నారు.

## నేడు సిఐఆర్ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:*



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక సిఐఆర్ క్లబ్‌లో సాయంత్రం 4గంటలకు నిర్వహించడం జరుగుతుందని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వారు తెలిపారు. ఈ వేడుకలలో మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని, అలాగే కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ, ఫాకల్టీ సభ్యులు, సేవా మహిళలు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జెఎన్‌టీయూలో మహిళ దినోత్సవ వేడులు

*రామగిరి, మార్చి07, ప్రభాతవార్త*

మండలంలోని మంథని జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ3 యాజమాన్యం ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించడంకు ఏర్పాట్లను చేసింది. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎ ఏరియాల సేవా సమితి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవంను పురస్కంచుకొని మహిళా మహారాణుల గురించి తెలిసేలా అవగాహణ తదితర మహిళల విజయాలను వివరించనున్నారు. అదే విధంగా ప్రపంచంలో మహిళల ప్రాముఖ్యతను వివిధ కార్యమాల ద్వారా తెలియజేయనున్నారు. తదితర కార్యక్రమాల అనంతరం ఇటీవలె ముందస్తుగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలో, ఆటల పోటీల్లో గెలుపొందిన మహిలకు ఈక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గోంటున్న మంథని కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఇ.భారతి, అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు ఎం. స్వాతిగౌడ్‌ల చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నారని సింగరేణి ఆర్జీ3 యాజమాన్యం తెలిపింది. ఈక్రమంలో అధిక సంఖ్యాలో మహిళలు పాల్గోన్ని కార్యక్రమంను విజయవంతం చేయాలని ప్రకటనలో కోరింది.

## వింత గొర్రె పిల్ల జననం

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన పోగుల జనార్ధన్ అనే గొర్ల కాపరికి సంబంధించిన గొర్రెకు రెండ తలకాయలు, ఎనిమిది కాళ్లతో జన్మించింది. దీని సమా చారం గ్రామస్తులు తెలవ డంతో పలువురు వచ్చి ఆసక్తిగా చూస్తున్నారు. పశువైద్యులను సంప్రదించగా ఇలాంటివి జన్యుపర లోపంతో జన్మిస్తాయని వారు అన్నారు.

## చివరి ఆయ కట్టు వరకు నీరు అందిస్తాం

**- ఈ నెల 24 వరకు ఎస్ఆర్ఎస్‌పి సాగు నీరు: ఎమ్మెల్యే దాసరి**

*పెద్దపల్లి, ప్రభాతవార్త:*



పెద్దపల్లి నియోజక వర్గంలోని రైతాంగానికి ఈ నెల 24 వరకు నిరవ ధికంగా ఎస్ఆర్ఎస్‌పి కాలువ నుంచి సాగునీరు సరఫరా జరుగు తుందని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఆర్ఎస్‌పి కాలువ ద్వారా నీటి సరఫరా లేకపోవడంతో రైతాంగం కష్టించి పండించిన పంట ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయని, ఈఎన్‌సిలు గుర్తించి మురళీధర్ రావు, వెంకటేశ్వర్ రావుతో చర్చించామని అన్నారు. నియోజక వర్గంలో రైతాంగం పడుతున్న ఇబ్బందులను వివరించరి కష్టించి పండించిన పంట చివరి దశకు చేరిందని, కాల్వల ద్వారా నిరవధికంగా నీటి సరఫరా జరపాలని రైతుల పక్షాన విన్నవించామని తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు విన్న అ ధికారులు స్పందించి ఈ నెల 24న ఎస్ఆర్ఎస్ డి 83, డి 86ల ద్వారా నీటి సరఫరా జరుపుతామని హామీ ఇచ్చారని తెలిపారు. నియోజక వర్గంలోని చివరి ఆయకట్టు వరకు రైతాంగానికి సైతం ఎస్ఆర్ఎస్‌పి కాలువల ద్వారా సాగునీరు అందేలా కృషి చేస్తామని అన్నారు. రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాగు నష్టపోకుండా నీటి సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు.

## దేవాలయానికి మైక్‌సెట్ల అందజేత

*రామడుగు ప్రభాతవార్త:*



మండలంలోని గోపాల్‌రావుపేటలో జరుగుతున్న బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన కొలిపాక లింగయ్య సునిత దంపతులు మైక్‌సెట్‌లను అందించారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ది కమిటి చైర్మెన్ నార్ల రమేష్ మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు సుమారు 70000 విలువలైన మైక్‌లు అంపిల్‌ఫైర్ తదితర సామాగ్రినిఅందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు డింగిరి సత్యనారాయణ చార్యులు, భక్తజన బృందం సభ్యులు దొరపాటు సీతారాంరెడ్డి, ముదిగంటి రాజిరెడ్డి, ఎడవెల్లి పాపిరెడ్డి, కాసారపు బుచ్చిరాములు గౌడ్,ముదిగంటి సత్యనారాయణరెడ్డి, ఎర్రోజు సత్యనారాయణచార్యులు, బత్తిని మల్లేశంగౌడ్, ఇనుగుర్తి శంకరయ్య, తదితరులు పాల్గోన్నారు




## చలో డిల్లీ కార్యక్రమాని విజయవంతం చేయాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తు ప్రవేటుకరణ,కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా డిల్లీలో నిర్వహిస్తున్న కిసాన్ ర్యాలీని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోది ప్రభుత్వం అవలబిస్తున్న కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను ప్రతి ఘటిస్తూ ప్రైవేటీకరణ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు,రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డిల్లీలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఉపాధి హామి పనిని పట్టణ కేంద్రాలకు విస్తరింపజేయాలని,కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు.విద్యా వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించాలని అన్నారు.దేశంలో సంపన్నులు ఆస్తులపై,సంపదపై పెద్ద ఎత్తున పన్నులు విధించి పేదల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. చలో డిల్లీ కార్యక్రమం ఏప్రిల్ 5న పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, రామంచ అశోక్, చిలుక బాబు, మోర అజయ్, గణేష్, శ్రీధర్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఎస్పీ పార్టీ నేతలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*



బీఎస్పీ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కుమ్మరి సంపత్ మండలంలోని అన్నారంలో ఇటీవల ఉప్పులేటి రాజయ్య అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం, బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ మంద బాలయ్య, జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు బొనగిరి ప్రభాకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అన్నివిధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అరెల్లి రాజు, బీఎస్పీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ వేడుకలు

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మండలంలోని వివిధ గ్రామాలలో హోలీ పండుగ వేడు కలు ప్రజలు మంగళవారం ఘ నంగా జరుపుకున్నారు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు మహిళలు యువకులు తారత మ్యం లేకుండా స్నేహభావంతో వివిధ రంగులతో ఒకరికొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలంగాణ సంప్రాదాయబద్ధంగా ప్రజలు హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామాల ప్రజాప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.









# ఘనంగా హోలీ వేడుకలు







**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్, ప్రభాతవార్త :** హోలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కలెక్టర్, సిపిలు రెవెన్యూ అధికారులతో సరదాగా నృత్యాలు చేస్తూ రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం కలెక్టర్ కర్ణన్ మాట్లాడుతూ హోలీ పండుగను స్నేహపూర్వక వాతావరణంలో సహజమైన రంగులను వాడి ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, జి.వి.శ్యాంప్రసాద్ లాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, జిల్లా అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## గోదావరిఖనిలో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని పట్టణంలో హోలీ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పెద్దలు, యువకులు, మహిళలు వారి స్నేహితుల ఇండ్లకు తిరుగుతూ రంగులు జల్లుకుంటూ పండుగ వేడుకలను జరుపుకున్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని ప్రముఖులు ప్రధాన కేంద్రాల వద్ద తోటి వారితో పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. యువకులు బైకులపై తిరుగుతు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఆర్‌సిఓఎ క్లబ్‌లో జరిగిన వేడుకల్లో ఉన్నతాధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. జిఎం కల్వల నారాయణ సేవా సమితి అధ్యక్షురాలు పద్మ నారాయణ, ఆర్జీ రీజియన్ సేఫ్టీ జిఎం సాంబయ్య జయ సాంబయ్య అన్ని గనుల, డిపార్ట్‌మెంట్‌ల ఉన్నతాధికారులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు చిలుక శ్రీనివాస్, డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, పొనగోటి శ్రీనివాస్, మదన్ మోహన్, అనిల్ గబాలే, జితేందర్ సింగ్, వసంత్ కుమార్, లేడీస్ క్లబ్ మెంబర్స్ బీనాసింగ్, నిర్మల, లక్ష్మి, నీరజ, శ్రీదేవి, స్వరూప, రోజు, అరుణ తదితరులు పాల్గొన్నారు. బిజెపి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో కూడా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు క్యాతం వెంకట రమణ, జక్కుల నరహరి, సిరిశెట్టి మల్లేష్ గౌడ్, కుంబాల రాజు, ముసుగుల భాస్కర్ రెడ్డి, కుంబాల కనకరాజ్, రవి, రాజు, భాస్కర్ తదితరులున్నారు.



## జగిత్యాలలో..

**- వేడుకల్లో పాల్గొన్న పోలీసులు, ఉద్యోగులు, పిల్లలు,ప్రజలు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** హోలీ పండుగను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పోలీసులు ఒకరిపై ఒకరు రంగులు చల్లి ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు.జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లిన డిఎస్పీలు ప్రకాష్, రవీంధర్‌రెడ్డి, సిఐలు కిషోర్, ఆరిఫ్ అలీఖాన్, కోటేశ్వర్, లక్ష్మీనారాయణ, నాగేశ్వర్‌రావు, రమణమూర్తి, ఆర్ఐ, ఎస్సైలు మనోహర్‌రావు, లోకిని రామ్, అనిల్, పోలీస్ సిబ్బంది ఎస్పీకి రంగులు పూసి ఆనందంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు.జగిత్యాల పట్టణంలోని భవానీ నగర్ వాసులు ప్రభాకర్ రెడ్డి,మాధవరెడ్డి,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్వగృహంలో తాటిపర్తి రాంచంద్రరెడ్డి, బాలకృష్ణరెడ్డి, పరీక్షిత్ రెడ్డి, అక్షారెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలు, చిన్నారులు, ఉద్యోగులు,హోలీ వేడుకలు పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా



శాఖ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిఆర్టీయు నాయకులు అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్,జిల్లా ఎస్పీ భాస్కర్, డిఎస్పీ ప్రకాష్‌లను కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనంద్‌రావు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు, రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు సత్యనారాయణరావు, సత్యరాజు,రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్ ప్రసాద్ ,రాజగోపాల్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో...

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా హోలి సంబరాలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం హోలి సంబరాలు జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ఎస్పి అఖిల్ మహాజన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.హోలి సంబరాలలో ఎస్పి డాన్స్ చేశారు.వివిధ హోదలోని అధికారులు శుభాకంక్షాలు తెలిపారు.రంగు నీల్లు చల్లుకుంటు శుభాకంక్షాలు తెలుపుకుంన్నారు. వీధుల్లో ప్రజలు రంగులు చల్లుంకుంటు శుభాకాంక్షలు తెలిపారు.చిన్న రులు పెద్దలు రంగులు పోసుకున్నారు.మన్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్వర్యంలో హోలి సంబరాలు నిర్వహించారు. ఒకరికొరు రంగులు చలుకుంటు శుభకంక్షలు తెలుపుకున్నారు.ఎస్పి అఖిల్ మహాజన్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హోలి శుభాకంక్షాలు తెలిపారు.విద్యానగర్ అభయ అంజనేయ అసోసియేషన్ బోల్లి రాంమోహన్ అధ్వర్యంలో హోలి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.



# బాల సాహిత్యంలో కందేపి రాణి ప్రసాద్‌కు అవార్డు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందించనున్న ప్రభుత్వం

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 07, ప్రభాతవార్త :** బాల సాహిత్యంలో సేవలందించినందుకు సిరిసిల్లకు చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ కందేపి రాణి ప్రసాద్‌కు రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ప్రకటించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు రంగాల్లో సేవలందిస్తున్న మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులను ప్రకటించింది. పలు రంగాలకు చెందిన మొత్తం 27 మందిని ఈ ప్రత్యేక అవార్డులకు ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది మొత్తం 27 మంది మహిళలను అవార్డుతో పాటు ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని ప్రభుత్వం అందించనుంది. సిరిసిల్లకు చెందిన రచయిత్రి కందేపి రాణి ప్రసాద్ ప్రభుత్వ అవార్డుకు ఎంపికైంది. సాహిత్య రంగంలో ఆమె చేసిన సేవకు ఈ గుర్తింపు లభించింది. బాల సాహితి వేత్తగా యాభై పుస్తకాల రచన, మహిళా శిశు అభ్యుదయం కోసం ప్రమాదకర జబ్బుల గురించి అవగాహన కల్పించేందుకు రచనల్లో కథలు, కవితలు, వ్యాసాలు, పజిల్స్, సైన్స్, వ్యాసంగం, గల్పికలు తదితర ప్రక్రియల ద్వారా ప్రయత్నించారు. పూలతోట బాల సాహిత్యం, సరదా సరదా బొమ్మలు, వార్త దినపత్రిక మొగ్గలో పిల్లల కోసం బొమ్మలతో అచ్చయిన వ్యాసాలు, నెలవంక బాల సాహిత్యం, హరివిల్లు, సైన్స్ పాయింట్ బాలతేజం మాస పత్రికలో సైన్స్ పాయింట్, నంది వర్ధనాలు నానీలు, బాల్యమా ఎక్కడ నీ చిరునామా వ్యాసాలు, విహారం యాత్రా కథనాలు, కస్తూరిబా జీవిత చరిత్ర, మిఠాయి పొట్లం సైన్స్ వరల్డ్, సీతాకోకచిలకా, హౌస్ వైఫ్, పూలజడ, స్వీటి మిల్కీ ఓ చిలుక, ద్రాక్ష గుత్తులు, కనుచూపు మేర, సౌరభం,



పజిల్స్ ప్లాంట్, బొటనికల్ జూ, సృజన, క్వారంటైన్, డాక్టర్ చెప్పిన కథలు, నా జ్ఞాపకాల్లో అమ్మ లాంటి ముద్రిత రచనలు రాణి ప్రసాద్ వెలువరించారు. అనువాదాలు, వ్యాసాలు కూడ రచించారు. రాణి ప్రసాద్‌కు అవార్డు రావడం పట్ల సిరిసిల్ల పట్టణంలోని సాహితి వేత్తలు హర్షం ప్రకటించారు.

## ఆస్తులను కోల్పోతున్న సంస్థ..?

**రామగిరి, మార్చి07, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3ఏరియా పరిధిలో ఉన్న వివిధ ఖాళీ భూములను సంస్థ కోల్పోతుందని విశ్వసనీయంగా తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్ళితే సింగరేణి సంస్థకు శివరాంనగర్, రాంనగర్, నాగేపల్లి, పన్నూరు, వకీల్‌పల్లి కాలనీ, సెంటినరికాలనీ, తదితర ప్రదేశాల్లో గ్రామాల్లో సింగరేణి సంస్థకు చెందిన ఖాళీ స్థలాలు అనేకంగా ఉన్నాయి. అయితే ఈస్థలాల్లో కొందరు పలుకుబడి ఉన్నవాళ్ళు పాక వేస్తున్నారని, అదే విధంగా సింగరేణి సంస్థ ఖాళీ స్థలం పక్కనున్న పలువురు వారు వారి పరిధి దాటి హద్దు పాతకుంటూ పాక వేస్తున్నారని పులువురు నల్లసూరీల నుంచి ఆరోపణలు గుంపుమంటున్నాయి. అయితే ఇంత జరుగుతున్న సంబంధిత సింగరేణి ఏరియా అధికారులు ఆస్తులను కాపాడటంలో శ్రద్ధ వహిచడం లేదా, లేకా ఇంకేమైనా అంతర్యం ఉన్నదా, అనే అనుమానాలు కార్మికుల్లోంచి, కార్మిక వర్గంలోంచి వ్యక్తమైతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు




ప్రత్యేక దృష్టి పెట్టి సింగరేణి ఆస్తులను గుర్తించి హద్దులను పరిశీలించి సంస్థ ఖాళీ భూములను కాపాడాలని కార్మికులు, కార్మిక వర్గం నాయకులు కోరుతున్నారు. మరీ ఈదిశగా అధికారులు చర్యలు తీసుకుంటారో? లేకా ఏం చేస్తారో.. వేచి చూద్దాం.

## విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో కుస్తూరిబా గాందీ బాలికల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను హమ్ స్వచ్ఛంద సంస్థ కరీంనగర్ వారి ఆద్వర్యంలో అందజేయడం జరిగిందని వ్యవస్థాపక అద్యక్షులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ వార్షిక పరిక్షలలో 9.8, 10 జిపిఏ సాధిస్తారో వారికి సంస్థ పక్షాన 2016 రూపాయల నగదు పారితోషకం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కే. శ్రీనివాస్, టి. తిరుపతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల ఆత్మీయ బంధువు సిఎం కేసీఆర్

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల ఆత్మీయ బంధువు సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి కార్మికులను సిఎం కెసిఆర్ కడుపులోపెట్టుకొని కాపాడుకుంటున్నారని అన్నారు. సోమవారం గోదావరిఖనిలోని విశ్వం కమ్యూనిటీ హాల్‌లో సింగరేణి కార్మికులతో ఎమ్మెల్యే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగు అందిస్తున్న సింగరేణి కార్మికులంటే సిఎం కెసిఆర్‌కు ఆమితమైన ప్రేమాభిమానాలని అన్నారు. గతంలో సిఎం కెసిఆర్ గోదావరిఖని కేంద్రంగా సింగరేణి సింహ గర్జన సభ నిర్వహించారని అన్నారు. గతంలో జాతీయ కార్మిక సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి కారుణ్య నియామకాల ద్వారా ఏర్పాటు చేసి కార్మికులకు అండగా నిలిచింది సిఎం కెసిఆర్ అని అన్నారు. సింగరేణి కార్మికులకు కోసం సిఎం కెసిఆర్ అనేక హక్కులను అమలు చేశారని అన్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చి తాము తోడుగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, గండ్ర దామోదర్ రావు, జాహిద్ పాషా, పర్లపల్లి రవి, పాముకుంట్ల భాస్కర్, వడ్డెపల్లి శంకర్, శేషగిరి, చెలకలపల్లి శ్రీనివాస్, మండ రమేష్, పుట్ట రమేష్, జలపతి, నారాయణదాసు మారుతి, నాయిని శంకర్, దాసరి శ్రీనివాస్, తోడేటి శంకర్ గౌడ్, సమ్మయ్య తదితరులున్నారు.



## రోడ్డుపైనే పశువులు...
## ఇబ్బందిపడుతున్న స్థానికులు, భక్తులు



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి క్షేత్రంలో రోడ్లపైనే ఆవులు గేదెలు గుంపులుగా సంచరిస్తుండడంతో రోడ్లపై వెళ్లే స్థానికులతో పాటు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపైకి వదలడంతో ఉదయం నుండి రాత్రి వరకు ఆహారం కోసం పలు వీధుల్లో తిరుగుతున్నాయి. రాత్రి వేళల్లో గుంపులు, గుంపులుగా రోడ్లపైనే పడుకోవడంతో రోడ్లపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం ధర్మపురిలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండగా ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. రోడ్లపైనే పశువులు ఉండడంతో వారు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సార్లు లేగలు రోడ్డుపైనే పోట్లాడుకుంటుండడంతో ద్విచక్రవాహనదారులతో పాటు చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. ఒకవైపు కుక్కలు కోతులతో ఇబ్బందిపడుతున్న స్థానికులు మరోవైపు పశువులతో సైతం అసౌకర్యానికి గురికావాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై పశువులు తిరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## జమ్మికుంటలో ఘనంగా హోళీ సంబరాలు

- మున్సిపల్ చైర్మన్, సిఐ ఆనంద కేళీ



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధీలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట సిఐ కె. రామచందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా హోళీ సంబరాల వేడుకలు జరుపుకున్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయలు ప్రతిబింబించే ప్రధానమైన తెలుగు పండుగలలో హోళీ పండుగ ఒకటి. జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా యువతి, యువకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోళీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్‌పర్సన్, సిఐ రామచందర్ రావు, జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, కేడిసిసిబి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు నృత్యాలతో హోరెత్తించారు. పెద్ద తేడా లేకుండా కుల మతాలకతీతంగా పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు హోళీ సంబరాలలో మునిగితేలారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ వార్షికోత్సవ వేడుకలు

- భక్తిశ్రద్ధలతో హోమాలు, పూజలు చేసిన భక్తులు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటి అధ్యక్షులు సిరిమల్ల జయేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు గోడపర్తి శ్రీనివాస శర్మ మంత్రోచ్ఛరణల మధ్య మంగళవారం గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, పంచగవ్య ప్రాశన, రుత్విక్ వరణం, నవగ్రహ యోగిని, వాస్తు క్షేత్రపాలక సర్వతోభద్ర మండపారాధన, అష్టదశ కలశపూజ, చండీ హోమం, రుద్ర హోమం నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి హోమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు బిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సిరిమల్ల జయేందర్, రాజేంద్ర ప్రసాద్, ప్రతాప రెడ్డి, అనమాన రాజేందర్, మురళి, సహర, శ్రీను, వొల్లాల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో హోళీ వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువకులు, యువతులు, పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# హాత్ సే హాత్ జోడో బహిరంగ సభను విజయవంతం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీన కరీంనగర్‌లో జరిగే హాత్ సే హాత్ జోడో బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపాల్ బగేల్ ఈ సభకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. వారు చేస్తున్న 2500 రూపాయలకు వడ్ల కొనుగోలు, 500 రూపాయలకే సిలిండర్లను ఇవ్వడం వంటి వాటిని బహిరంగ సభలో వివరిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే సిలిండర్ ఇస్తామని, 2500 రూపాయలకే వడ్ల కొనుగోలు చేస్తామని, ఎవరైతే వనయవసాయం చేస్తున్న రైతులు వారికి ఇందిరమ్మ భరోసా కింద ఏటా 15 వేల రూపాయలు వచ్చేవ విధంగా, భూమిలేని వ్యవసాయ కూలీలకు 12వేలు ఇచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. తెలంగాణ అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్‌రూం ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇల్లులేని వారికి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. గరిబీ హటావో నినాదం తీసుకొచ్చి



కూడు గూడు నినాదంతో బ్యాంకులను జాతీయికరణ తీసుకొచ్చి ఉపాధిహామీ పథకం తీసుకొచ్చి అనేక సంక్షేమ పథకాలు సోనియాగాంధీ నాయకత్వంలో ముందుకు తీసుకురావడం జరిగిందన్నారు. కరీంనగర్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, ఎంపిటిసి బాస రాజశేఖర్, సర్పంచ్ కదిరి రాజ్ కుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం

- భారీగా తరలివచ్చిన భక్తులు



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి రథోత్సవం కార్యక్రమం మంగళవారం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజు రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో రథం ముందు స్వామివారికి స్వాగతం పలికారు. స్వామివారి రథోత్సవాన్ని పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. స్థానిక అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యులు ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఉత్సవమూర్తులను రథంలో పెట్టి రథ హోమం నిర్వహించారు. అలాగే రథం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి రథోత్సవంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ న్యాత విజయ జార్జి, ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మల్యాల గంగనర్సయ్య, చింతలపల్లి మునీందర్‌రెడ్డి, లింగంపల్లి బాబు, ఏనుగుల లచ్చిరెడ్డి, అంబాల రామస్వామి, మనోహర్‌రెడ్డి, కటకం చంద్రయ్య, అంబాల శ్రీకాంత్, డాక్టర్ సత్తన్న, పొక్కిలి దేవయ్యతో పాటు మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అలాగే సాయంత్రం స్వామివారికి చక్రతీర్థ స్నానం, పుష్పయాగం, దోలోత్సవం, మహా పూర్ణాహుతి, క్షమా ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి గ్రామ బలి కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ న్యాత విజయ జార్జి, ఆలయ కమిటీ చైర్మన్ కటకం మల్లేశం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## చందుర్తిలో మండలంలో హోలీ పండుగ వేడుకలు



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలో హోలీ పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో జరిగిన హోలీ వేడుకల్లో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, నాయకులు మార్త సత్తయ్య, సిర్రం తిరుపతి, సిరికొండ శ్రీనివాస్, బత్తుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు పాల్గొన్నారు. హోలీ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు.

## ఎమ్మెల్సీని కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



**రుద్రంగి, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ, శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్‌ను మండల ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని ముదిరాజ్ సంఘం నాయకులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బోయిని చంద్రయ్య, గండి నారాయణ, పోగుల నరసయ్య, పాల నర్సయ్య, రాగుల మల్లేశం, పిసరి శ్రీనివాస్, కొమిరె గంగ నర్సయ్య, గురి నాగేష, గురి కొండయ్య, పండుగ సురేష్, బోయిని దశరథం పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఏ వీధి చూసినా చిన్నారుల కేరింతలు, ఆనందోత్సాహాల మధ్య రంగులు చల్లుకుంటూ ఆటపాటలతో ఎంజాయ్ చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని సీనియర్ వైద్యులు మనోహర్‌కు బిజెపి నాయకులు రంగులు పూశారు. వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు వాకింగ్ అనంతరం రంగులు చల్లుకొని సంబరాలు జరిపారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు రంగులు చల్లుకొని వేడుకలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ, ఎర్రం మహేష్, రేగుల మల్లికార్జున్, జర్నలిస్టు నాయకులు పంపరి శంకర్, శ్రీరాముల శ్రీధర్, లాయక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**తంగళపల్లి, ప్రభాతవార్త:** తంగళపల్లి మండల వ్యాప్తంగా హోలీ వేడుకలను మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకొని ఆప్యాయతతో హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ హోలీ వేడుకల్లో ఎంపీపీ పడగల మానస రాజు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## నిరుపేద పెళ్ళికి పుస్తె మట్టెలు అందించిన లగిశెట్టి శ్రీనివాస్



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** మండలంలోని ఆవునూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలోని ఆడబిడ్డ పెళ్ళికి సహాయం చేయాలని వారికి సొంత గూడు కూడా లేని నిరుపేదలని బీజేపీ పార్టీ మండల నాయకుడు సొల్ల క్రాంతి శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు లగిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి శ్రీనివాస్ స్వయంగా ఆ నిరుపేద ఇంటికి వచ్చి పుస్తె మట్టెలను కానుకగా అందించారు. ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నాల సత్యంరెడ్డి, గణేష్, శ్రావణ్, రాము, నరేష్, కర్రెడ్ల మల్లారెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం

- డీఎస్పీ నాగేంద్రచారి

**చందుర్తి, ప్రభాతవార్త:** గ్రామాల్లోని నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి అన్నారు. చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డీఎస్పీ నాగేంద్రచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటకు ముందుకు వచ్చిన యువతను అభినందించారు. గ్రామాల్లోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలవైపు ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే పోలీసులను సంప్రదించాలన్నారు. ఆధ్యా గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్, సీఐ కిరణ్ కుమార్, సర్పంచ్ అట్లపల్లి రమ్య, ఎస్ఐ రమేష్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిట్టల భూమేష్, నాయకులు ఎడ్ల కిషన్, నల్లపు దివాకర్, కపిల శంకర్, అవనూరు అశోక్, నరేష్, మహేష్, అంజయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ప్రజాప్రతినిధుల అండ

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో ముస్లిం నిరుపేద కుటుంబానికి చ ఎందిన ఎండీ షాహీన్-షరీఫ్ దంపతులు కూతురు వివాహానికి సర్పంచ్ గణప శివజ్యోతి 5 వేలు, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం 25 కేజీల బియనయం, తంగళపల్లి మండల మదీనా మజీద్ కమిటీ తరపున అధ్యక్షులు హమీద్ 2 వేలు అందించారు. ఈ సందర్భంగా సాయం అందించిన దాతలకు వధువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గనప మదన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి, బిఆర్ఎస్ నాయకులు బుస్స లింగం, రాగిపెల్లి కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్లు నిర్మాణం పనులు ప్రారంభం

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** కమాన్‌పూర్ మండలంలోని దాసరి పల్లెలో 5లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి మంగళవారం కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, వార్డు సభ్యులు దాసరి రాంచందర్, గుర్రం కవిత, నాయకులు గడప కృష్ణమూర్తి, నీల రాజయ్య, కమ్మగోని అనిల్, బొజ్జ చారి, భూపల్లి జ్యోతి, అంబటి కనకయ్య, నారాయణ, సాన సురేష్ తదితరులున్నారు.



# కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేస్తాం

**- పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు**

పాలకుర్తి, ప్రభాతవార్త.

రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజా వ్యతిరేక పాలనను వ్యతిరేకిస్తూ ఈ నెల 9న టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేస్తామని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం సాయంత్రం బసంతనగర్ ప్రెస్‌భవన్‌లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిడినగర్ సర్పంచ్, కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు నూర సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చేస్తున్న పనులకు బిల్లులు రావడం లేదని ఆయన ఆరోపించారు. ప్రజలకు మంచి



జరుగుతుందనే ఆలోచనతో ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని, ఆమె ఆశలు గల్లంతయ్యాయని నూర సమ్మయ్య అన్నారు. కుటుంబ పాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి సభ జరుగుతుందని, ఈ సభ విజయవంతం కోసం ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేతృత్వంలో మండలం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలను సమీకరిస్తున్నట్లు నూర సమ్మయ్య తెలిపారు. జిల్లా కాంగ్రెస్ మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ దిశా నిర్దేశంలో అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను, ప్రజలను కరీంనగర్ సభకు తరలిస్తున్నట్లు నూర సమ్మయ్య వివరించారు. సమావేశంలో బసంతనగర్ ఎంపిటిసి పాత భాగ్యలక్ష్మి రవీందర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, తలారి శంకర్, వేల్పుల రాజ్‌కుమార్, తువ్వ సతీష్, శిలగాని రాజేశం, రావుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టర్కీ భూకంప బాధితులకు ఆర్థిక సహాయం

కోదాడ రూరల్, మార్చి 7 ప్రభాతవార్త



జమాతే ఉల్మాయే హింద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్ రషీద్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ, పరిసర గ్రామాల ప్రజల నుండి టర్కీ భూకంప బాధితుల సహాయార్థం సేకరించిన రూ. 2.40 లక్షల విరాళాలను మంగళవారం జమాత్ ఉలేమా కోదాడ బాధ్యులు హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వ్యక్తులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం మానవత్వానికి నిదర్శనమన్నారు. భూకంపంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు చిన్నాభిన్నమై భీకరమైన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జమైతే హింద్ కోదాడ యువకులు చేస్తున్న సామాజిక సేవను అభినందించారు. భూకంప బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా హమీద్ సాహెబ్, మౌలానా ఇబ్రహీం సాహెబ్, అబ్దుల్ అజీజ్ సాబ్, హఫీజ్ సమైన్, హమీద్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ సంబరాలు

పాలకవీడు, మార్చి 7 ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో హోళీ సంబరాలను మంగళవారం ఘనంగా ఉత్సాహంగా సంతోషంగా జరుపుకున్నారు. కుల మతాలకతీతంగా రంగులు పూసుకుంటూ యువత, చిన్నారులు, పెద్దలు ఘనంగా హోళీ పండుగను జరుపుకున్నారు. కల్మషం లేని మనసుతో మనకబారిన బతుకులకు కొత్త రంగులను రంగులు పూసుకుంటూ హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, మార్చి 7 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు స్థానిక శ్రీ కిషోర్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో మహిళా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఉత్తమ సేవలందించిన మహిళలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మహిళా ప్రజాప్రతినిధులు, మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది, మహిళా ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## సహజసిద్ధ రంగులతో హోళీ జరుపుకోవాలి

కోదాడ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త



సహజ సిద్ధ రంగులతో హోళీ వేడుకలను జరుపుకోవాలని సేవ్ సాయిల్ సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని నయానగర్‌లో గడప గడపకు కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రసాయనిక రంగుల వినియోగంతో కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. సింథటిక్ కలర్స్ వద్దు సహజసిద్ధ రంగులు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సేవ్ సాయిల్ ఆర్గనైజర్స్ శెట్టి సూర్యప్రకాష్, జిల్లేపల్లి గోపి, వాలంటీర్లు శ్రీహర్ష, శరత్, సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బస్‌పాస్ మేళా

కోదాడ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త

కోదాడ ఆర్టీసి డిపో పరిధిలోని అర్హులైన దివ్యాంగులకు బస్‌పాస్ మేళాను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. ఈ నెల 8, 9 తేదీలలో అనంతగిరి, 10న బాలాజీనగర్, 11న అమీనాబాద్, 13న కిష్టాపురం, 14న పాలారం, 16న చనుపల్లి, 17న బొజ్జగూడెం తండా గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి బస్‌పాస్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. అర్హత గల దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు రెండు పాస్‌పోటోలను తీసుకువచ్చి బస్‌పాస్‌లు పొందవచ్చన్నారు.

## ఘనంగా హోళీ వేడుకలు

మునగాల, మార్చి 7 ప్రభాతవార్త

హోళీ పండుగ సందర్భంగా మునగాల, మండల పరిధిలోని పలు గ్రామాల్లో హోళీ వేడుకలను మంగళవారం చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య కేరింతలు కొడుతూ హోళీ శుభాకాంక్షలతో వేడుకలు నిర్వహించారు. నూతనోత్సాహంతో హోళీ వేడుకల్లో చిన్నా పెద్ద తారతమ్య భేదం లేకుండా ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొన్నారు.

## అన్నెం శిరీషకు సేవా నందిని అవార్డ్

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని వేపలసింగారం సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి మహిళ విశిష్ట కీర్తి పురస్కారంలో భాగంగాసేవా నందిని అవార్డ్ అందుకున్నారు. సోమవారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో తారా ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని నందిని అవార్డ్‌ను రాష్ట్ర బిసి కమీషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, సినీనటి మంజుభార్గవి చేతుల మీదుగా ఆమె అందుకున్నారు. ఈ నడిపించడంతోపాటు కరోనా కాలంలో 60 రోజులపాటు గ్రామస్థుల సహకారంతో నిరుపేద కుటుంబాలకు ఉచిత అన్నదా నం, నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన సందర్భంగా సేవా నందిని అవార్డ్‌ను అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తారా అకాడమీసంస్థ చైర్మన్ సంకె రాకేష్, సినీ టెలివిజన్ ప్రముఖులు రోజారమణి, వై.విజయ, శారోనిలౌస్, రాగిణి, దివ్యవాణి, ప్రీతినిగమ్, ఢిల్లి రాజేశ్వరి, పోతురాజు రమేష్‌బాబు, శ్వేతకిరణ్, పలువురు సినీ నటులు, నృత్యకళాకారులు తదితరులు పాల్గొన్నారు.




## కమాన్‌పూర్ మండలంలో హోళీ వేడుకలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం హోళీ వేడుకలు ఘనంగా జరిగాయి. హోళీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ బస్టాండ్ సెంటర్‌లో యువతను ఒక వద్ద చేర్చి హోళీ వేడుకలను నిర్వహించారు. హిందూ పండుగ సాంప్రదాయం గురించి ప్రతీ ఒక్కరికి తెలియజేయాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన కొమ్ము శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ఉప్పరి శ్రీనివాస్, జంగపల్లి అజయ్, బొజ్జ చారి, కాస రవన్న, నీలి రాజయ్య, మేడగోని శ్రీనివాస్, గన్నెవరు రవి, మల్లారపు అరుణ్, జంగపల్లి శ్రీనివాస్, చిన్న సదయ్య, అభి, మోర ప్రశాంత్, మల్యాల రాజేష్, కుక్క సతీష్, గోపు పర్వతాలు, కొమ్ము కుమార్, సాన సురేష్, యువకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఘనంగా హోళీ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు, యువకులు, చిన్నారులు, మహిళలు తోటి స్నేహితులకు రంగులు జల్లుతూ పండుగ వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని భూంనగర్‌లో గల తన నివాసంలో బిజెపి నాయకులు గొట్టె ముక్కుల సురేష్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులతో కలిసి హోళీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ హోళీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మోలుగూరి రాజవీరు, లింగంపల్లి కరుణాకర్, మోర మనోహర్, సయ్యద్ ఫయాజ్, ఐద తిరుపతి, వునుకొండ తిరుపతి, గంగుల సతీష్, కల్వల శ్రీనివాస్, బండి రాజేష్, రవితేజ, అరుణ్, సతీష్, మహేందర్ తదితరులున్నారు.

## కన్నుల పండుగగా కళ్యాణోత్సవం

నడిగూడెం, మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామ సమీపంలో గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామాపురం, కృష్ణానగర్, బరాఖత్‌గూడెం తదితర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కన్నుల విందుగా తిలకించారు. పురోహితులు వారణాసి బుచ్చిరామయ్య, వెంకట ప్రసాద్, ప్రసాద్ ఎంతో నిష్టతో కళ్యాణోత్సవాన్ని చేపట్టారు. ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టగా సుమారు 5 వేల మంది భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

# కోమటిరెడ్డిని విమర్శించే అర్హత పున్న కైలాస్‌కులేదు

కట్టంగూర్, మార్చి 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేయడంతో పాటు మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత కాంగ్రెస్ నేత పున్న కైలాష్‌కు లేదని కట్టంగూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు పర్యాయాలు శాసనసభ్యులుగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా గత 30 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డిది అన్నారు. ప్రజా ప్రతినిధిగా అభివృద్ధి చేయడంతో పాటు వ్యక్తిగతంగా వేలాది కుటుంబాలకు ఆపద సమయాల్లో ఆదుకొని కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తిపై స్థాయి మరిచి అనుచిత వ్యాఖ్యలు చేయడం డబ్బు కోసమే అన్నారు. ఎవరి వద్దో ప్యాకేజీలు



తీసుకుని కోమటిరెడ్డి లక్ష్యంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కైలాష్ తక్షణమే క్షమాపణలు చెప్పని పక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు, కోమటిరెడ్డి అభిమానులు ఊరుకోరన్నారు. ఈవిలేకరుల సమావేశంలో వార్డు సభ్యులు కాపుగంటి గోపి, నాయకులు చెరుకు రామన్న, నిమ్మల యాదయ్య, ఉట్కూరు శీను, ఏనుగు సైదులు, చింతల కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ మోహన్‌రావు

తుంగతుర్తి, మార్చి 7, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు మండల కేంద్రంలోని రామాలయం ప్రాంగణం ముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించే సభాస్థలాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ మోహన్‌రావు పరిశీలించారు. సభ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎలాంటి లోటు పాట్లు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట సీఐ నాగార్జునగౌడ్, ఎస్‌ఐ డానియల్, ఏపీఎం నర్సయ్య, సీసీ యాదగిరి, ఐకేపీ సిబ్బంది, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, కటకం వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా హోళి సంబరాలు

కట్టంగూర్, మార్చి 7 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా హోళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, పెద్దవయస్సు వారు, మహిళలు, పురుషులు అనే తారతమ్యంలేకుండా ఉత్సాహంగా హోళి సంబరాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు వేర్వేరుగా మాట్లాడుతూ కుల, మత బేధాలకతీతంగా నిర్వహించుకునే పండుగ హోలి పండుగ అన్నారు. ఈ పండుగను ప్రజలు మండలవ్యాప్తంగా ఆనందోత్సాలతో జరుపుకున్నారన్నారు. డిండిలో... డిండి పట్టణంతోపాటు మండలవ్యాప్తంగా పలు వీధుల్లో ప్రజలు హోలి వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం హోళి సెలవు కావడంతో మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని హోళి సంబరాలు నిర్వహించారు. పట్టణంతోపాటు పలు గ్రామాల్లో ఘనంగా రంగులు చల్లుకుని ఆనందోత్సవంతో గడిపారు. రంగుల హోలి రంగోలి హోలిపండుగను కులమతాలకతీతంగా, చిన్నా పెద్దతేడా లేకుండా మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. డిండిలోని



రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద హోళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పట్టణ ఎస్ఐ దేరంగుల సైదులును పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హోళి శుభాకాంక్షలు తెలిపారు. ఈవేడుకల్లో మత్స్యశాఖ సొసైటీ చైర్మన్, టిఆర్ఎస్ మండల నాయకులు మేకల కాశన్న, ఎంపిటిసి బుసిపాక వెంకటయ్య, వార్డ్ మెంబర్ బాలయ్య, బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎంఏ కలీం, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గుర్రం సురేష్, బద్దెల తిరుపతయ్య, వార్డ్ మెంబర్ నరేష్, మేడమోని నిరంజన్ పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ పండుగ సంబరాలు

నూతనకల్, మార్చి 7, ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో హోలీ పండుగ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతి యువకులు పెద్దలు కులమతాలకతీతంగా ఒకరికి ఒకరు రంగులను పూసుకుని హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని కలిసిన రాకేష్

డిండి, మార్చి 7 ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, ఎంపి రాహుల్‌గాంధీ లండన్ పర్యటనలో ఉండగా డిండి మండలకేంద్రానికి చెందిన బిక్కుమండ్ల రాకేష్ తన కుటుంబసభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. రాహుల్‌గాంధీ లండన్ పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రవాస కాంగ్రెస్ యువజన విభాగం ఉపాధ్యక్షులు బికుమాండ్ల రాకేష్ తన కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన రాకేష్ 15 సంవత్సరాల క్రితం లండన్ ఉద్యోగ వెళ్లి ఐటీ మేనేజర్‌గా పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. అనంతరం బ్రిటిష్ పార్లమెంట్ భవనంలో పార్లమెంట్ అధ్యయనంపై జరిగిన సమావేశంలో రావుల్‌గాంధీతో పాల్గొన్నారు. ఈసందర్భంగా భారతదేశంలో జరిగిన హాత్ జోడో యాత్ర ద్వారా అనేక సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. కాలినడక ద్వారా వివిధ ప్రదేశాల్లో వెళ్తున్న సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చాయని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా పేర్కొన్నట్లు రాకేష్ తెలిపారు. రాకేష్ తన కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారని, రాహుల్‌గాంధీని కలవడంపై రాకేష్ కుటుంబం ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

# హోళీసంబరాలతో హోరెత్తిన దేవరకొండ



•దేవరకొండ,మార్చి 7,ప్రభాతవార్త:

హోళీ పండుగ సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలో చిన్నాపెద్ద తేడాలేకుండా హోళీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య రంగుల హేళి హోళి జరుపుకుని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు, పిల్లలు నృత్యాలు చేస్తూండగా డిజె పాటలతో దప్పులతో దేవరకొండ పట్టణం దద్దరిల్లింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ హోదాలు మరిచి రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్యలు ఆనందంగా అందరితో వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాలకు గుర్తుగా ఇలాంటి పండుగలు చేసుకుంటారని, వసంత ఋతువు ఆరంభంతో ఆహ్లాదకరమైన ప్రకృతి రమణీయంగా మారుతుందని , కోయిల రాగాలతో ప్రకృతి పరవశించిపోతుందని ఈ అద్భుతాన్ని ప్రసాదించే వాతావరణంలో అందరూ సేదతీరాలని కోరుతూ పట్టణ ప్రజలకు హోళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమురాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, పాత్లవత్ లక్ష్మణ్, హరికృష్ణ, హరిదాస్, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు నకిరేకల్‌లో మహిళా దినోత్సవ కార్యక్రమం

కట్టంగూర్, మార్చి 7 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని, నకిరేకల్ నియోజకవర్గంలో నియోజకవర్గస్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నకిరేకల్ మండలంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ మూసి రోడ్ నందు ఉదయం 11.00గంటలకు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ పొరెండ్ల సునీత, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరవుతారని, మండలానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు, సమభావన, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, మహిళా ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పకుండా హాజరుకావాల్సిందిగా కోరారు.

# ఘనంగా హోళీ వేడుకలు

బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త



బీబీనగర్ మండల వ్యాప్తంగా మంగళవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి కామ దాహనం అనంతరం మంగళవారం ఉదయం హోళీ వేడుకలను నిర్వహించారు. ఒకరికి ఒక్కరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో చిన్నా, పెద్దా, తేడా లేకుండా సంబూరాల్లో మునిగిపోయారు. హోళీ వేడుకల సందర్భంగా మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు హోటు చేసుకోలేదు.

# చౌటుప్పల్‌లో ఘనంగా ఘనంగా హోళీ వేడుకలు

చౌటుప్పల్, మార్చి 7 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా మంగళవారం హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వసంత రుతువును ఆహ్వానిస్తూ వయో, లింగ భేదం లేకుండా వివిధ రకాల రంగులు, ద్రవాలతో హోళీ వేడుకలను కన్నుల పండువగా జరుపుకున్నారు. సోమవారం రాత్రి కాముడు కాల్చారు. స్థానిక బొడ్రాయి వద్ద మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాముడు కాల్చారు. చౌటుప్పల్ కచ్చీరు(రచ్చబండ) వద్ద నిర్వహించిన హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయం ముందు స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టి హోళీ వేడుకలను నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, మాజీ జెడ్పీటీసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒరగంటి రాజేందర్‌గౌడ్, వరగంటి మహేందర్, ఈడుగు వెంకటేశం, ఎండి.వసీమ్, తాడూరి పరమేష్, గోశిక నర్సింహా, బొబ్బిళ్ల సుభాష్, పాశం రామరాజు, చింతల తిరుమల్‌రెడ్డి, అమరేందర్, చింతకింది రమేష్, పబ్బు సత్యం తదితరులున్నారు. చింతల తిరుమల్‌రెడ్డి, డాకోజు శ్రీనివాస్, వెంకటేశం, నాగరాజుతో పాటు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. అదే విధంగా రత్నానగర్, హనుమాన్‌నగర్‌లో హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో ఒకరిపై ఒక్కరు రంగులు వేసుకుంటూ ఆటా.. పాటలతో హోళీ వేడుకలను నిర్వహించారు.



అదే విధంగా వలిగొండ రోడ్డులోని కెసిఆర్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హోళీ వేడుకల్లో ఆర్‌సి దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, డిసి బెంబర్స్ గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, పోలోజు శ్రీనివాసచారి, ఉప్పు ఆంజనేయులు, ఎండి.అక్బర్ పాషా, కామిశెట్టి చంద్రశేఖర్, సిలివేరు మంగయ్య, తిరందాసు జగన్, భాస్కర్‌గుప్తా, దాచెపల్లి శ్రీనివాస్, సూరోజు సత్యనారాయణ, అయ్యాదపు ప్రతాప్‌రెడ్డి, పోలోజు రాజుచారి, వనం రాజు, మహిళా ప్రతినిధులు దాచెపల్లి లక్ష్మీ, మొదుగాల సాహితీ, నాంపల్లి సంగీత, పోలోజు శ్రీలత, ఉప ఉప సరిత, కాసుల సరస్వతి, చింతల కరుణ, తిరందాసు పవిత్ర, సూరోజు శోభారాణి తదితరులున్నారు.

# ఘనంగా స్వర్గీయ మధవరెడ్డి 23వ వర్ధంతి వేడుకలు

బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 23వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసార్ మండలంలోని మాధవరెడ్డి స్థూపానికి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ మంత్రి ఉమామాధవరెడ్డిలు పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. అనంతరం బీబీనగర్ మండలంలోని మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.సలీం ఖాన్, జల్లి అంజయ్య, ఆముదాల పాండు, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

# 52వ జాతీయ భద్రతా వారోత్సవాలు

బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త



52వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా మంగళవారం హెచ్‌ఐటిఇఎస్-ఎన్‌సిసి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హైద్రాబాద్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ సహకారంతో, బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో కన్‌స్ట్రక్షన్ సైట్ ఆఫీస్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎయిమ్స్ ఇడి డా॥వికాస్ బాటియా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్త దాతలకు సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డా॥ నీరజ్ అగర్వాల్, హెచ్‌ఐటిఇఎస్-ఎన్‌సిసి సిబ్బందికి చెందిన 48 మంది దాతలు రోగి ప్రాణాలను కాపాడేందుకు తమ విలువైన రక్తాన్ని దానం చేశారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

చింతపల్లి,మార్చి7,ప్రభాతవార్త:



తిరేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయంలో గుట్టమీద సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు , మాజి సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్,కొరివి యాదగిరి, మ్రు శ్రీదేవి ప్రభాకర్‌రావు, కలగోని రాజశేఖర్, మ్రు పాండురంగారావు, తిరుమని పాపయ్య, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

.. ప్రవీణవెంకటరెడ్డి



చింతపల్లి,మార్చి7,ప్రభాతవార్త:

ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటిచైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు.అంతర్జాతీ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ విద్యార్థినిలు ఎంపి జోగినపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఛాలెంజ్‌లో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఘనంగా స్వర్గీయ మధవరెడ్డి 22వ వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 7 ప్రభాతవార్త

స్వర్గీయ హోం శాఖా మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 23వ వర్ధంతి వేడుకల సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఉన్న మాధవరెడ్డి కాంస్య విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి మాధవరెడ్డి చేసిన సేవలను ప్రస్తుతించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సామిడి రాఘవరెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, నాయకులు చిన్నం ఆలరాజు, జాల మల్లేశం, కంది లక్ష్మారెడ్డి, నల్ల అంజయ్య, ఊదరి నర్సింహా, కాటెపల్లి శేఖర్, చెవ్వగోని వెంకటేశం, గోశిక రవి, చెన్నగోని నర్సింహ తదితరులున్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో మాధవరెడ్డి వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 7 ప్రభాతవార్త



టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో మాధవరెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన స్థూపానికి, చిత్ర పటానికి, ఆర్టీసి బస్టాండ్‌లోని ఆయన కాంస్య విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ ప్రాంత అభివృద్ధికి మాధవరెడ్డి చేసిన సేవలను ప్రస్తుతించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎండి.హన్నుబాయి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో సిలువేరు నర్సింహా, నల్ల పర్వతాలు, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, మారగోని అశోక్, ముత్యాల పాపిరెడ్డి, తడక కోటేశ్వర్ తదితరులున్నారు. అదే విధంగా దండుమల్కాపురంలోని మాధవరెడ్డి 23వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గ్రామ వార్డు సభ్యులు దేవ శ్యామ్, జింక ముత్యం , ఎండి.జహంగీర్, మెగిలి రాజిరెడ్డి, సిలువేరు శేఖర్, గుర్రం అంజయ్య, దౌడి లింగస్వామి, చందుపట్ల సాయి తదితరులున్నారు.

# మొల్ల విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 7 ప్రభాతవార్త



కెతొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మెల్లమాంబ విగ్రహావిష్కరణ ఈ నెల 13న నిర్వహించడం జరుగుతుందని నారాయణపురం కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను సంఘ ం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతంలోని రామాయణంను తెలుగులోకి అనువదించి మనకు అందించిన మెల్లను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అతే కాకుండా కుమ్మరి కులానికి చెందిన మొల్ల విగ్రహాన్ని నారాయణపురం మండలంలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అధిక సంఖ్యలో కులస్తులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు సంజీవ, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి గాలయ్య, కోశాధికారి చిలువేరు భిక్షం, గౌరవ సలహాదారులు చిలువేరు అంజయ్య, భిక్షం, వీరేశం, శంకర్, వెంకటేశం,

# నియోజకవర్గ ప్రజలకు హోలి పండుగ శుభాకాంక్షలు

## అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని హోలి పండుగ ఇస్తుంది

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, మార్చి 7, ప్రభాతవార్త: హోలి పండుగను పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు నాయకులకు, అభిమానులకు, కార్యకర్తల నడుమ భారీ ర్యాలీతో బయలుదేరి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు. సంతోషం, ఔనత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలని, ఆనందకరమైన, సురక్షితమైన రంగుల హోలీ జరుపుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో పండుగలకు ప్రాధాన్యత పెరిగిందని, అన్ని వర్గాల ప్రజలు పండుగలను సుఖసంతోషాలతో జరుపుకుంటున్నారు. తెలంగాణ అన్ని మతాలు, వర్గాల కలయికగా భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తోందని హోలీ కూడా కులమతాలకు అతీతంగా ప్రజలంతా సంతోషంగా జరుపుకోనే



పండుగ అని వెల్లడించారు. శాంతియుతంగా జరుగుతున్న వేడుకలో అధికారుల అతిఉత్సాహంతో తమ వెంట వచ్చి ప్రజలను ఇబ్బందులు గురిచేయడం సరికాదన్నారు. ప్రతిదానికి సమాధానం చెప్పే రోజుల దగ్గరకు వచ్చాయి అని తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, మండలాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

దేవరకొండ,మార్చి7,(ప్రభాతవార్త):



మండలంలోని దుబ్బతండ గ్రామపంచాయితికి చెందిన మూడావత్ బాలు(45) అనారోగ్యంతో మృతిచెందాడు.వారిది పేదకుటుంబం కావడంతో స్థానిక సర్పంచ్ ఇస్లావత్ చంద్రీ లక్ష్మణ్ విషయం తెలుసుకుని మృతుడు బాలు అంత్యక్రియలకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కలిగించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

## రామలింగేశ్వరుని మాసకళ్యాణం

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త



ప్రసిద్ధశైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్ల మాస కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.అర్చకుల వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల పంచాక్షరీ నామాల నినాదాల మధ్య స్వామి వారి కళ్యాణమహోత్సవం శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు.కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ అత్యంత మనోహరంగా ఆద్యంతం ఆధ్యాత్మికవాతావరణంలో భక్తులు పరవశించి పోయారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన హోళీ సంబరాలు

నార్కట్‌పల్లి మార్చి 7 ప్రభాతవార్త



చెడు పై మంచి గెలుపును సూచించే రంగుల కేళి హోళీ పండుగను మండలంలో ఘనంగా జరుపుకున్నారు.చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ మండల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగను ఆరోగ్యకరంగా జరుపుకోవాలని, రసాయనాలు కలిసిన రంగులను వాడి అనారోగ్యం పాలు కావద్దని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మండల యువత, స్థానిక నాయకులతో ఆయన ఆనందోత్సాహాలతో హోళీ పండుగను జరుపుకున్నారు.కార్యక్రమంలో మండల నాయకులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త

చెడుపై మంచికి గెలుపుకు చిహ్నంగా జరుపుకునే హోళీ పండుగతో సమాజంలో ఉన్న చెడుపై మంచి గెలిచి అందరూ సుభిక్షంగా ఉండాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం హోళీ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ప్రజలతో మమేకమై హోళీ సంబరాల్లో పాల్గొన్నారు.మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం అన్ని రంగాలలో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి బంగారు తెలంగాణ సాధనకు తోడ్పడాలని ఆయన కోరారు.కార్యక్రమాలలో పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర మహోత్సవంలో వాటర్ ప్యాకెట్లు పంపిణీ

మోతె, మార్చి 7, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల జాతర సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి ఆధ్వర్యంలో మంగళవారం వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు అయ్యప్ప దీక్ష ప్రసార సమితి ఆధ్వర్యంలో వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వచ్చిన భక్తులు సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుంట నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు అప్పల లక్ష్మయ్య, కోశాధికారి గుండ్లపల్లి నాగేశ్వరరావు, చారి, ప్రద్యుమ్నారెడ్డి, కారింగుల కాశయ్య , గురిజాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ దేవతకు బోనాలు సమర్పణ

మోతె, మార్చి 7, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో తిరుపతమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభ నుండి ఏర్పాటు చేసి గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు బోనాలు తయారుచేసి డప్పు చప్పులతో గ్రామంలో ఊరేగుతూ, దేవాలయం వద్దకు చేరుకొని, అమ్మవారికి మూడు ప్రదక్షిణలు చేసి అనంతరం దేవతకు బోనాలు సమర్పించారు. అమ్మవారికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బోనాలు సమర్పించారు. దీంతో గ్రామంలో సందడి నెలకొంది. వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా వివిధ గ్రామాల నుండి బంధువులు రావడంతో కుటుంబ సభ్యులు బంధువులతో సందడి చేశారు.

## ఘనంగా హోలి సంబరాలు

గుర్రంపోడ్, మార్చి 7, ప్రభాతవార్త:



గుర్రంపోడు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కుల,మతాలకతీతంగా రంగులు పూసుకుంటూ హోలీ పండుగను చిన్నలు, పెద్దలు ఘనంగా జరుపుకున్నారు. కల్మషం లేని మనసుతో మస్కబారిన బతుకులలో కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలి పండుగ జోరుగా నిర్వహించారు. చిన్నారులు కోలాటాలు, చప్పట్లు కాముని పాటలతో హోలీ సంబరాలు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు

అర్వపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:



జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోలీ సంబరాలలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ దంపతులు, పర్సాపల్లి సర్పంచ్ పుప్పాల శేఖర్, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు దబ్బేటి యాదగిరి, ఎషబోయిన రాంబాబు, ఆవుల మధు, బానోతు సైదులు, జీడి ఉపేందర్, సోనబోయిన వెంకన్న, మధు, నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ



అర్వపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ చిన్నారులతో కలిసి హోలీ వేడుకలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోమటిరెడ్డితో సంబరాలు

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త



భువనగిరి పార్లమెంటు సభ్యులు, స్టార్ క్యాంపెయినర్ మండల వాసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హోలీ సంబరాలను జరుపుకుని శుభాకాంక్షలు తెలిపారు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు.నార్కట్‌పల్లి మరియు చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, గుడిపాటి లక్ష్మీనర్సింహ్మా, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డిలు కోమటిరెడ్డిని కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

# వడ్డీలేని రుణాల అందజేత

నార్కట్‌పల్లి,మార్చి 7 ప్రభాతవార్త

మహిళా దినోత్సవ కానుకగా తెలంగాణ ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాల నిధులను విడుదల చేసి వారు మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి మండలంలోని మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి లోన్స్ యొక్క వడ్డీ మాఫీ 3.65 కోట్ల రూపాయలను నేడు ఎమ్మెల్యే చిరుమిర్త లింగయ్య చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు ఏపిఎమ్ ఒక ప్రకటనలో తెలిపారు.మండల కేంద్రంలోని బొబ్బిలి వనజ గార్డెన్‌లో మహిళాదినోత్సవ వేడుకలలో భాగంగా నిధులను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.అన్ని మహిళా సంఘాలవారు కార్యక్రమానికి హాజరయి

## బాయిజమ్మ స్థాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



దేశమంతా ఆనంద ఉత్సావాల మధ్య జరుపుకునే హోలి అనే రంగుల పండుగ రోజు కూడా బాయిజమ్మ స్థాయి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అన్నదాన మహత్తర కార్యక్రమం జరిగింది. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు డాక్టర్ రామయ్య, వాడాయ్ మదునా బాయి, యం.డి సజ్జుబేగం, నలువల సురేష్ సహకారంతో గర్బిణులకు బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్బిణిలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం వల్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మండలాలకు, పల్లెలకు చెందిన గర్బిణిలు, బాలింతలు, అనారోగ్య బాధితులు పండుగ పూటైనా హోలి రోజు బెల్లంపల్లి కమ్యూనిటి హెల్త్ సెంటర్‌కు రాగం వైద్యం అనంతరం వారికి ఆహారానికి ఇబ్బంది కలగకుండా మధ్యాహ్న భోజనం అందించడం పండుగ పూట ఎంతగానో ఆనందాన్ని ఇచ్చిందని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి ఆనందం వ్యక్తం చేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థపకులు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సేవకులు ఇగురపు బాస్కర్, ఏనుగు హేమలత, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, మీడియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు

మిర్యాలగూడ క్రైం,మార్చి 7 ప్రభాతవార్త

హిందువులు సంప్రదాయబద్ధంగా జరుపుకునే హోలి పండుగ మంగళవారం మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు వివిధ రాజకీయ పక్షాల నాయకులు, స్నేహితులు, బంధువులు, చిన్న పెద్ద తేడా లేకుండా పరస్పరం రంగులు చల్లుకొని ఆనంద వ్యక్తం పరిచారు. గిరిజనులు సంప్రదాయబద్ధంగా మిర్యాలగూడ బస్టాండ్ వద్ద బంజారా మహిళలతో కలిసి హోలీ సంప్రదాయ నృత్యం చేసి సంతోషం వ్యక్తం చేశారు. టిఎన్‌జిఓ,ఎల్ఐసి, బిసి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హోలి సంబరాల్లో మునిగితేలారు. డిఎస్‌పి వెంకటగిరి అధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. సంబరాల్లో మాజీ శాసనమండలి



చీఫ్‌విప్ ధీరావత్ భారతీరాగ్యానాయక్, అకిలభారత బంజారా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధీరావత్ సైదులాబ్‌నాయక్, మాలోతు దశరథనాయక్, రవితేజనాయక్, సందీప్, భీమాల్లనాయక్, రాజునాయక్, హరినాయక్, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సరాఫ్ల వెంకన్నయాదవ్, నలమేల వెంకయ్యముదిరాజ్, గుడిపాటి కోటయ్యయాదవ్, సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు





ఖమ్మపాటి శ్రీనివాస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోల సైదులుముదిరాజ్, పందాల మదన్‌మోహన్, రజక సంఘం నాయకులు ఎర్రబెల్లి దుర్గయ్య, సుధాకర్, బండారు చంద్రశేఖర్, తోట యోగేందర్ మురళి, జంగా లక్ష్మణ్‌యాదవ్, మారం శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం హోలి సంబరాల్లో డిఎస్‌పి వెంకటగిరి,ఒన్‌టౌన్ సిఐ రాఘవేంద్ర, ఎస్ఐలు సుధీర్‌కుమార్, కోటేష్, సైదిరెడ్డి , కృష్ణయ్య, శివతేజ, హెడ్‌కానిస్టేబుల్ మీసాల వెంకటేశ్వర్లు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో కావలి వెంకన్న అధ్వర్యంలో ఘనంగా హోలి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణముదిరాజ్, ఉపేందర్, కనకయ్యయాదవ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఆక్రమించుకున్న భూములపై ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలి

**-విబిఏ పార్టీ జిల్లా అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్**

జన్నారం, ప్రభాతవార్త :

అక్రమంగా ఆక్రమించుకున్న భూములపై ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలని విబిఏ పార్టీ జిల్లా అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున జన్నారం మండల కేంద్రంలో గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ జన్నారం మండల పరిధిలోని పలు గ్రామాలలోని ప్రతి ఒక్క చెరువు, కుంటలు శిఖంలు ఎస్సిలకు ఇచ్చిన భూములు కబ్జాకు గురైనాయని వీటిపై ఉన్నత ప్రత్యేక అధికారులను కమిటీగా నియమించి పూర్తి స్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు బయటపడుతాయని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం వరకు సోషల్ మీడియా ద్వారా వినతి పత్రాలు స్పీడ్ పోస్టుల ద్వారా పంపిన రెవెన్యూ అధికారు అవినీతిని వివరించిన కేవలం బదిలీ చేయడం అధికారల వద్ద



మాముళ్లు తీసుకోని వదిలి పెట్టడం బంధువల పెర, కులం పెర పై అధికారులు, నాయకులు కాపాడటం రోజు జరుగుతూనే ఉంది. మండల పరిధిలోని దాదాపు అన్ని చెరువులు కబ్జాకు గురైనవి కాబట్టి గురైన చెరువులతో పాటు కడం కినల్ పరిధిలో ఉన్న భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయో అదే విధంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వెనుక ఉన్న చెరువు, కుంట, భూమి, వడ్డెపల్లి చెరువు గుట్టలు బోర్లు ఏవిధంగా పట్టాలు అయినాయి. ఈ చెరువులతో పాటు ఇంక ఎన్ని ఎంత భూమి ఉంది. ఎవరి ఎవరెవరి కబ్జాలో ఏ అధికారి చేశారో గత ముప్పై నుండి నలభై సంవత్సరాల వరకు పూర్తి సామగ్రా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు పవర్ దినేష్, తిరుపతి, నర్సయ్య, లింగన్న, కండ్లే దుబ్బయ్య, రాజయ్య పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల మధ్య హోలి వేడుకలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేటలో హోలి వేడుకలను ఆనందోత్సవాల మధ్య మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగులు చల్లుకున్నారు. పాత్రికేయులు, వ్యాపారులు బైక్‌లపై తిరుగుతూ ప్రముఖులను కలుస్తూ రంగులు చల్లి సంబరాల్లో మునిగితేలారు. ఈ వేడుకల్లో లక్షెట్టిపేట ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు మైలారపు శ్రీనివాస్, పాత్రికేయులు రాయించు రమేష్, గడికొప్పుల రమేష్, చింద చంద్రశేఖర్, మాదాని కృష్ణ, కుడెల్లి వరుణ్, ఒరగంటి సత్యనారాయణ, ఎల్తపు తిరుపతి, గంధం సత్యనారాయణ, కుషనపల్లి సత్యనారాయణ, పెట్టెం నరేష్, సత్యం చిలువేరు ప్రేమపార్, దాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి రామనన కాలనీలో హోళి సంబరాలు

మందమర్రి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో హలి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మందమర్రి రామన్ కాలనీ వాసులు హోలి పండుగ సంబరాల్లో ఒకరికి ఒకరు రంగులు పూసుకొని, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. నిత్యం ఎల్లవేళాల ఎప్పుడు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. హోలి సంబరాలలో చిన్నారులు, పెద్దలు అందరూ కలిసి చిందులు వేశారు. ఒకరికి ఒకరు కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ





**- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్**
**- ఎంపి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హోలీ వేడుకలు**

**కరీంనగర్, ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ పండుగ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు. హోలీ పండుగ సందర్భంగా మంగళవారం ఎంపి సంజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని కోర్టు చౌరస్తాలో హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిజెపి శ్రేణులు, పట్టణ ప్రజలు, యువతీయువకులు అధిక సంఖ్యలో పాల్గొని రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. డీజే పాటలతో, యువతీ యువకుల నృత్యాలతో హోలీ వేడుకలు హుషారుగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎంపి సంజయ్ మాట్లాడుతూ కామ దహనంతో చెడు దహనమై మరుసటి రోజే రంగుల పండుగతో మంచిని ప్రసాదించేది హోలీ పండుగన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలకు హోలీ రంగుల పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. గాలి, నీరు, నిప్పు, నింగి, భూమి అనే పంచభూతాలను కొలిచేది, పూజించేది హిందూ ధర్మమే అన్నారు. రంగుల పండుగ ప్రజలను ఏకం చేస్తుందని, జీవితం నుండి అన్ని రకాల ప్రతికూలతలను తొలగిస్తుందన్నారు. ప్రేమ, సోదరభావాన్ని, సామరస్యాన్ని, ఆనందాన్ని హోలీ పండుగ తీసుకువస్తుందన్నారు. హోలీ పర్వదినం సందర్భంగా ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని, రంగులమయం కావాలని ఎంపి బండి సంజయ్ ఆకాంక్షించారు.

# రామగుండం కమీషనరేట్‌లో ఘనంగా హోలీ వేడుకలు

**- పాల్గొన్న సిపి రెమా రాజేశ్వరీ - రంగు జల్లుకుంటూ పండుగ వేడుకలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్‌లో హోలీ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పోలీస్ కమీషనరేట్‌లోని హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు రామగుండం సిపి రెమా రాజేశ్వరీ, రెండు జిల్లాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ పండుగ వేడుకలను నిర్వహించుకొని హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ హోలీ వేడుకలను ప్రజలంతా ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హోలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపి, రంగుల మయం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్, పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, జైపూర్ ఎసిపి నరేందర్, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, బెల్లంపల్లి ఎసిపి సదయ్య, స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, సిసిఎస్ ఎసిపిలు వెంకటేశ్వర్లు, ఉపేందర్, ఎఆర్ ఎసిపిలు



సుందర్ రావు, మల్లికార్జున్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్లు, ఐటి సెల్ ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్, కమీషనరేట్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్‌పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో...

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు ఒక కుటుంబ సభ్యులుగా కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. బ్యాండ్ మేళాలు, ఇతర సంగీత నృత్యాల మధ్య ఆనందాలను పంచుకుంటూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు ఒక బృందంగా బయలుదేరి పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడును కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి సుబ్బారాయుడు వారితో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు కమిషనర్ క్యాంప్ కార్యాలయం నుండి డిఐజి కార్యాలయం వరకు నృత్యాల మధ్య వెళ్లి డిఐజి కె.రమేష్ నాయుడుకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు, డిఐజి రమేష్ నాయుడుల ఆధ్వర్యంలో వివిధ స్థాయిలకు చెందిన పోలీసులు కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు బ్యాండ్ మేళాలతో వెళ్లి కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ దంపతులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో అడిషనల్ డిసిపి (శాంతి భద్రతలు) ఎస్.శ్రీనివాస్, ఎసిపిలు తుల శ్రీనివాసరావు, కరుణాకర్ రావు, జె.విజయసారథి, సి.ప్రతాప్, ఎస్‌బిఐ జి.వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్లు సిమెచ్ నటేష్, లక్ష్మీబాబు, దామోదర్ రెడ్డి, విజ్ఞాన్ రావు, తిరుమల్, నాగార్జున రావు, ఆర్ఐలు సురేష్, మురళి, మల్లేశం, శేఖర్ బాబులతో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**వికలాంగులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న సిపి :** హోలీ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు తనకు ఎదురైన వికలాంగులను కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు వారికి స్వీట్లు పంపిణీ చేశారు.



## డాక్టర్ దన్నపునేని వెంకటరమణ సేవలు అభినందనీయం

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వైద్యులు దన్నపునేని వెంకటరమణ సేవలు అభినందనీయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ప్రముఖ చిల్డ్రన్ కార్డియాక్ సర్జన్ చిన్న పిల్లలకు గుండె సర్జరీ చేయుటకు విదేశాల నుండి వారి బృందంతో విచ్చేసి తెలుగు ప్రాంత ప్రజలకు ఉచితంగా ఆపరేషన్ చేసి చిన్నపిల్లల ప్రాణాలు కాపాడుతున్న డాక్టర్ దన్నపునేని వెంకటరమణకు ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెలమ సంక్షేమ కళ్యాణ మంటపంలో పాల్గొని వారిని సన్మానించిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచంలో పలు ప్రాంతాల్లో విశేష సేవలు అందించడం చాలా గొప్ప విషయమన్నారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రోత్సాహంతో తెలంగాణలో నిమ్స్‌లో పిల్లలకు గుండె శస్త్ర చికిత్సలు చేయడం గొప్ప విషయం అని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు అన్నారు.మెడికల్ కాలేజి,సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని,జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ కోసం సైతం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.డా.వెంకటరమణ మాట్లాడుతూ వైద్యునిగా నిరుపేద ప్రజలకు సేవా చేయడం ద్వారానే వైద్యునిగా సంతృప్తి కలుగుతుందని అన్నారు.జగిత్యాలలో సైతం పేద పిల్లల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్సలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు వెంకటేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు,డిఎమ్ఎచ్‌వో శ్రీధర్, డా.అజయ్‌రెడ్డి,వెలమ సంక్షేమ మండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# హోలీ పండుగ ఐక్యతకు చిహ్నాం

**- జిల్లా ఎస్పీ భాస్కర్, జిల్లా అడిషనల్ కలెక్టర్లు మకరంద్, లత**



**జగిత్యాల,ప్రభాతవార్త :** ప్రజలను ఒకే సమూహంగా చేసి భేదాభిప్రాయాలు లేకుండా ఐక్యతకు చిహ్నాంగా పండుగలు నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ భాస్కర్,అడిషనల్ కలెక్టర్లు మకరంద్,బిఎస్ లతలు అన్నారు. మంగళవారం ఎస్పీ క్యాంపు ఆఫీసులో అడిషనల్ కలెక్టర్ల క్యాంప్ ఆఫీసుల్లో,టిఎన్జీవో, ట్రెసా, పెన్షనర్స్, టీ సీనియర్ సిటీజన్స్ సంఘాల ప్రతినిధులు హోలీ వేడుకలు నిర్వహించారు. ఆ వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ,అడిషనల్ కలెక్టర్‌లు మాట్లాడుతూ హోలీ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతిభింభిచామన్నారు. నేచురల్ కలర్స్ వాడిన టీ ఎన్జీవో, రెవెన్యూ, పెన్షనర్స్ ,సీనియర్ సిటిజన్స్ సంఘాల ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్,ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్,పెన్షనర్స్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,టిఎన్జీవో కార్యదర్శి నాగేంధర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు పిసి హన్మంతరెడ్డి, యాకూబ్,ఎండి ఎక్బాల్,పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, నాయకులు కరుణ, విజయలక్ష్మి, నారాయణ, సత్యనారాయణ, వి.ప్రకాష్, విఠల్, గంగరెడ్డి, ఉప్పుగళ్ల మురళిధర్, వేణుగో పాల్‌రావు, గంగాధర్, పబ్బా శివానందం,రాజ్ మోహన్, సైఫోద్దిన్ పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు సిబ్బందికి**

# హోలీ పండుగ శుభాకాంక్షలు

**- జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ పాల్గొని జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని వేడుకల్లో పాల్గొనేవారు మద్యం సేవించకుండా దానికి దూరంగా ఉండాలని ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగలు వేడుకలు జరుపుకోవాలని సూచించారు. హోలీ వేడుకల తర్వాత స్నానాలకు చెరువులు కాలువల దగ్గర జాగ్రత్త వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హోలీ వేడకలు జరుపుకోవాలని సూచించారు. ఈ యొక్క వేడుకల్లో డీఎస్పీలు ప్రకాష్,రవీంద్రరెడ్డి,సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థిని చితకబాదిన గురుకుల పాఠశాల పీఈటి

**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి మండలం మగ్గిడిలో గల గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతిని విద్యార్థిని పాఠశాలలో పనిచేస్తున్న తాత్కాలికంగా ఉద్యోగం చేస్తున్న పీఈటి చితకబాదడంతో విద్యార్థినిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పాఠశాలలో చదువుతున్న సందీప్ అనే విద్యార్థి పాఠశాలకు తనవెంట పెన్‌డ్రైవ్ తీసుకురావడంతో గమనించిన పిఈటి సురేష్ పెన్‌డ్రైవ్ తీసుకురావడం తప్పంటూ చితకబాదాడు. దాంతో గాయాలైన సందీప్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ రాజమణిని అడుగగా విద్యార్థి పెన్‌డ్రైవ్ తీసుకురావడంతో పీఈటి కొట్టాడని, పిఈటి సురేష్ ఇట్టి పాఠశాలలో తాత్కాలికంగా ఉద్యోగం చేస్తున్నాడని, ఇట్టి సంఘటన జరగడంతో సురేష్‌ను ఉద్యోగం నుండి తొలగించినట్లు ఆమె పేర్కొన్నారు.

